ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ADVERTISING HERE
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
సోమవారం 7 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 198 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం : ఒవైసీ అసదుద్దీన్





# మూసీని ప్రక్షాళన చేస్తాం



ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా?
ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి.
55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.
మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా?
పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?"
'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి


**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**

గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాల కొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధశాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల కృషి గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరం. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ,

మిగతా 2లో..

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్
# రెసిడెన్షియల్ స్కూళ్లు

పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందిస్తాం
ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5వేల కోట్లు ఖర్చు
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయించామని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాంప్లెక్స్‌ల అంశంపై ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రులు మీడియాకు వివరాలు వెల్లడించారు.
"ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మించాలని నిర్ణయించాం. వీటిని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం. ఇవి దేశానికే ఆదర్శంగా ఉంటాయి. దసరా కంటే ముందే నిర్మాణానికి భూమి పూజ చేస్తాం.



## మావోయిస్టు సమస్య రూపుమాపడమే లక్ష్యంగా
# హైలెవెల్ మీటింగ్..



# కాంగ్రెస్ అంటేనే గోల్డెన్ గ్యారంటీ..

## మోదీ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన రేవంత్



**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
మహారాష్ట్ర సభలో తెలంగాణ రుణమాఫీపై మోదీ విమర్శలను తిప్పికొట్టారు సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ గ్యారంటీ గోల్డెన్ గ్యారంటీ అని రైతులు నమ్ముతున్నారన్నారు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ రైతు రుణమాఫీకి సంబంధించిన హామీని వచ్చిన ఏడాదిలోపే అమలు చేశామని గుర్తు చేశారు. 22లక్షల మంది రైతులకు ఇది లబ్ధి చేకూరిందని చెప్పారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇది అతిపెద్ద రుణమాఫీ అని తెలిపారు. మా ప్రయత్నాలు రైతుల సంక్షేమం పట్ల అంకితభావాన్ని చూపుతున్నాయని చెప్పారు. తెలంగాణ రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ఈ ప్రయత్నంలో మీ పూర్తి సహకారం అవసరమన్నారు రేవంత్ రెడ్డి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ హామీ ఇచ్చి అమలు చేయడం లేదని

మిగతా 2లో..

## పదేండ్లలో కేసీఆర్ ఏనాడైనా
# సెక్రటేరియట్‌కు వచ్చారా..?
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లలో కేసీఆర్ ఏనాడైనా సెక్రటేరియట్‌కు వచ్చాడా అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ శిల్పకళ వేదికలో ఇవాళ (అక్టోబర్ 6) కొలువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రొగామ్‌కు అటెండ్ అయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. చెప్పినట్లుగానే ఖాళీలను భర్తీ చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని.. ఇందులో భాగంగానే యువతకు ఉపాధి కల్పన కోసం స్కిల్ వర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# హైదరాబాదీలకు శుభవార్త..

మళ్లీ ఓటీఎస్
నీటి బకాయిలపై వన్ టైమ్ సెటిల్ మెంట్
ఆలస్య రుసుముతో పాటు వడ్డీ మాఫీ
ఈనెల 1 నుంచి 31 వరకు అమలు
పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తేనే పథకం వర్తింపు
సద్వినియోగం చేసుకోవాలన్న వాటర్ బోర్డు

**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
తాగునీటి బకాయిలు చెల్లింపునకు వాటర్ బోర్డు చక్కటి అవకాశం కల్పించింది. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న బకాయిలపై

మిగతా 2లో..

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
దసరా సెలవులకుతోడు ఆదివారం కూడా కలిసి రావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి నిత్యకల్యాణం నిర్వహించే సమయానికి మెట్ల దారిలోనూ భక్తుల రద్దీ పెరిగింది. దీంతో శ్రీలక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి క్యూలైన్లో ఎక్కువసేపు వేచి ఉండాల్సి వచ్చింది.

## 45 మంది ప్రయాణికులను కాపాడి..
## గుండెపోటుతో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్

**హైదరాబాద్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపోకి చెందిన డ్రైవర్ ఠాకూర్ రమేష్ సింగ్ గుండెపోటుతో మృతి చెందాడు. బస్సులో హుజురాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా గజ్వేల్ దగ్గరకు రాగానే ఛాతిలో నొప్పిగా ఉందని బస్సు పక్కకు ఆపాడు.దీంతో బస్సులోని ప్రయాణికులు ఆస్పత్రికి తరలించగా.. మార్గమధ్యలో డ్రైవర్ రమేష్ సింగ్ మృతి చెందాడు. బస్సులో ఉన్న 45 మంది



# మూసీని ప్రక్షాళన చేస్తాం

ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.

మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల
దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం

"నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా? మల్లన్నసాగర్ పేరుతో రైతులను బలవంతంగా ఖాళీ చేయించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తాం. మూసీ పరివాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండి. భారాస పార్టీ నిధులు రూ.1500 కోట్లు దాటాయి. 2014కు ముందు భారాస ఖాతాలో ఉన్నదెంత.. ఇప్పుడెంత? పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?" అని సీఎం ప్రశ్నించారు.

# హైదరాబాదీలకు శుభవార్త..

విధించిన ఆలస్య రుసుము, వడ్డీని మాఫీ చేస్తూ వన్టైం సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీ ఎస్)ను ప్రకటించింది. బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీచేశారు. దసరా పురస్కరించుకొని ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకురాగా... ఈనెల 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

బకాయిలు తగ్గించేందుకు..
వాటర్ బోర్డులో నీటి బకాయిలు అంతకంతకూ పెరిగిపోతుండటంతో వాటిని తగ్గించేందుకు ఓటీఎస్ ను అమలు చేయాలని వాటర్ బోర్డు గతనెల 19న ప్రభుత్వానికి లేఖ రాయగా, అందుకు అనుమతులిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువరిం చింది. ఓటీఎస్ కింద వినియోగదా రులు తమ బకాయిలను ఎలాంటి
ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లిం చవచ్చు. ఈ పథకాన్ని గతంలో 2016లో, మళ్లీ 2020లో అమలుచేశారు. ఒక్కో విడతలో రూ.400 కోట్లకుపైగా బకాయిలు వసూలు య్యాయి. అయితే నీటి బిల్లుల బకా యిలపై వడ్డీ మాఫీ కోసం అధికా రుల స్థాయిని బట్టి పరిమితి నిర్ణయించారు. మేనేజర్ స్థాయిలో రూ.2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10,000 వరకు, జనరల్ మేనే జర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ.1,00,000 వరకు, చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాటర్ బోర్డు ఎండీ ఆశోక్ రెడ్డి వినియోగదారులకు సూచించారు.

ఓటీఎస్ నిబంధనలు ఇలా..

ఓటీఎస్ ఈనెల 31 వరకు మాత్రమే అమల్లోఉంటుంది.
నల్లా కనెక్షన్ యాక్టివ్ ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
గతంలో ఓటీఎస్ ను వినియోగించుకోని వారు.. ఒకేసారి బిల్లు చెల్లిస్తే అలస్య రుసుము, వడ్డీ మాఫీ అవుతాయి.
ఒకవేళ గతంలో ఓటీఎస్ ను వినియోగించుకుంటే 50% మాఫీ అవుతుంది.
ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వారు భవిష్యత్తులో 24 నెలలపాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని ఆఫిడవిట్ ఇవ్వాలి.

## మావోయిస్టు సమస్య రూపుమాపడమే లక్ష్యంగా
# హైలెవెల్ మీటింగ్..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6**
కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సోమవారం ( అక్టోబర్ 7, 2024 ) మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సమీక్ష సమావేశం జరగనుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో నిర్వహించనున్న ఈ మీటింగ్ కు తెలంగాణ, ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్, మధ్యప్ర దేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీఎస్ లు, డీజీపీ హాజరుకానున్నారు.

2026 నాటికి మావోయిస్టు సమస్య రూపుమాపడమే లక్ష్యంగా ఈ సమీక్ష సమావేశంలో చర్చించనున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ( అక్టోబర్ 6, 2024 ) రాత్రికే ఢిల్లీ చేరుకోనున్నారు. రెండ్రోజుల కిందట ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అభయారణ్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగ స్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

గతేడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. దీంతో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. అసెంబ్లీ సమావేశాలు హాజరు కాలేదు. సరికదా.. ఎమ్మెల్యేగా ప్రతిపక్షనేతగా గజ్వేల్ నియోజకవర్గంలో సైతం ఆయన పర్యటించలేదు.

# కేసీఆర్ కనిపించడం లేదు..

## గజ్వేల్ పీసీలో ఫిర్యాదు

**గజ్వేల్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని నియోజకవర్గ ప్రజల ముందుకు తీసుకు రావాలని పోలీసులకు చేసిన ఫిర్యాదులో స్పష్టం చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ మీరెక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వారం రోజుల్లో జాడ తెలుపక పోతే.. తామే కేసీఆర్ ఆచూకీ తెలుసుకునేందుకు రంగంలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు.
ఎన్నికల్లో గెలిచి దాదాపు పది మాసాలు అవుతున్నా.. నేటికి గజ్వేల్ నియోజకవర్గంలో మీ జాడ లేదంటూ కేసీఆర్‌కు సూచించారు. ఎమ్మెల్యేగా మీ బాధ్యతలను మరిచవా కేసీఆర్? అని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును వేతనంగా తీసుకుంటున్నావంటూ ఈ సందర్భంగా కేసీఆర్‌కు శ్రీకాంత్ రావు గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల కాలిలో ముల్లు దిగితే పంటితో తీస్తనన్నావు కదా.. ఆ విషయం మరిచారా? అంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు చురకలంటించారు. మీ యోగ క్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత నిన్ను గెలిపించిన ప్రజలకు ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని ప్రజలకు తెలపాలని పోలీస్ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పనులు అసంపూర్తిగా మిగిలాయని ఆయన తెలిపారు. వాటి గురించి ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నిస్తారని ప్రశ్నించారు. పోలీసుల నుంచి సమాచారం రాకుంటే ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి నేరుగా వెళ్లి.. కేసీఆర్‌ను సందర్శించి యోగక్షేమాలు తెలుసుకుంటామని టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు పేర్కొన్నారు.
ఈ విలేకర్ల సమావేశంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్యారం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బాబ, ములుగు మండలం నరసింహారెడ్డి, నల్ల శ్రీను, శేఖర్, జగదేపూర్ మండల నాయకులు బరిగల నర్సింహులు, భువనగిరి రాజు, రతన్, స్వామి, రవి, క్యాసారం బాబా, నాయిని తిరుపతి, గిరిమల్లె రాజు, బాలయ్యగారి రాజు గౌడ్, షేర్ల భాస్కర్, ఫణి కుమార్, కరుణాకర్ రెడ్డి, భాస్కర్, మన్నె కృపానందం, జాలిగామ శ్రీనివాస్, రాజిరెడ్డిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



గతేడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. దీంతో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. అసెంబ్లీ సమావేశాలు హాజరు కాలేదు. సరికదా.. ఎమ్మెల్యేగా ప్రతిపక్షనేతగా గజ్వేల్ నియోజకవర్గంలో సైతం ఆయన పర్యటించలేదు. మరికొద్ది రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల జరిగిన ఏడాది కావస్తుంది. ఆయన మాత్రం ఎక్కడ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో కేసీఆర్ ఆచూకి కోసం ఫిర్యాదు చేశారు.

## లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**ఉప్పల్ అక్టోబర్ 6**
ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన ఉన్న వెలుగు గుట్టలో కొలువు తీరిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మ వారు దేవీ శరన్నవ రాత్రులలో భాగంగా ఆదివారం అమ్మ వారు లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మ వారికి పంచామృత అభిషేకము, షోడశ ద్రవ్యాలతో అభిషేకము, విశేష అలంకారము, సుహాసినులతో సామూహిక కుంకుమ అర్చనలు, 18 రకాల విశేషమైన మంగళ హారతులు తీర్థప్రసాద వితరణ అత్యంత భక్తి శ్రద్ధలతో విశేషమైన భక్తుల సమక్షంలో జరిగినాయి. అనంతరం చండీ హోమం విశేషంగా జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతీ మహా మంగళహారతి జరిగినది. అనంతరం దాతలచే అన్న ప్రసాద వితరణ ఆ జగన్మాత ప్రసాదంగా భక్తులకు అందించడం జరిగినది.సాయంత్రం 6 గంటలకు ప్రదోష అర్చనలో శ్రీచక్రానికి తులసీదళాలతో అర్చన జరిగినది. అనంతరం అమ్మ వారి ఊంజల్ సేవ తీర్థప్రసాద వితరణ విశేషమైన భక్తుల నడుమ విశేషంగా జరిగినది.ఈ విశేష కార్యక్రమాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి, జన్ని రఘు, గొరిగే మల్లేష్ (ఎ.జి.పి.), రుక్నపాల్ రెడ్డి , విజయ్ కుమార్, సంతోష్ , నవీన్ , సూర్య ప్రకాష్ , గీతాంజలి, లక్ష్మీ , కవిత అత్యంత భక్తి శ్రద్ధ లతో పాల్గొన్నారు. అమ్మ వారు రేపు కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం : ఒవైసీ అసదుద్దీన్

నిజామాబాద్ ప్రతినిధి, : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మోదీ ప్రభుత్వం మైనారిటీలపై చట్టాలు తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హైదరాబాద్ ఎంపీ ఒవైసీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. దేశంలోని 90 శాతం మసీదులకు ఎలాంటి యాజమాన్యాన్ని రుజువు చేసే పత్రాలు లేవని తెలిపారు. వక్ఫ్ బిల్లు సవరణ బిల్లు చట్టంగా మారితే మసీదులు, ఇతర ముస్లిం మతస్థలాలను లాక్కుంటారని ఆరోపించారు.
ఒక్కసారి ముస్లింలు ఒక స్థలాన్ని ప్రార్థన స్థలంగా ఉపయోగించడం ప్రారంభిస్తే.. ఆ స్థలం శాశ్వతంగా ముస్లింల ఆస్తిగా మారుతుందని%%. ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఆ నిబంధనను మారుస్తుందని వెల్లడించారు. యువతలో మార్పు రావాలని పిలుపు నిచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా మన నాయకుడు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. తద్వారా మన సమస్యలపై గొంతెతి పోరాడడానికి వీలుగా ఉంటుందన్నారు.

పాలస్తినాపై జరుగుతున్న దాడులపై కండన..
పాలస్తీనాపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 40 వేలకు పైగా కుటుంబాలు మృత్యువాత పడ్డాయని వాపోయారు. సంవత్సరం పైగా పాలస్తీనా పై దాడులు జరుగుతున్న పట్టించుకోవ డంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
నిరుపేదల ఇల్లు కూలగొట్టడం ఏమిటి?

కొత్తగా నియమితులైన కాంగ్రెస్ రాష్ట్ర రథసారథి మహేశ్ కుమార్ గౌడ్‌ను ఒవైసీ శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలు ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరూ గ్యారెంటీ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ చూపాలి కానీ నిరుపేదల ఇళ్లను కూల్చివేయడంపై మండిపడ్డారు. అభివృద్ధి పేరిట ఎందరో మంది నిరుపేద కుటుంబాలను రోడ్డున వేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తెచ్చిన యాక్టులో వచ్చిన నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బఫర్ జోన్ లో ఉన్న సచివాలయం ట్యాంక్ బండ్ సంగతేంటి?
తెలంగాణ నూతన సచివాలయం, ట్యాంక్ బండ్ ప్రాంతం, ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన విగ్రహాలు, ఈ ప్రాంతం మొత్తం బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని.. అయితే వీటిని కూడా తొలగిస్తారా లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అనే విషయంపై స్పష్టత ఇవ్వకపోతే పేదల ఇళ్లను ఎలా కూల్చివేస్తారని అన్నారు.

రాబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో సత్తా చాటుతాం..
త్వరలో రాబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో సత్తా చాటుతామని ఓవైసీ ధీమా వ్యక్తం చేశారు. మహమ్మద్ వక్త పై చేసిన వాక్యాలను ఖండిస్తూ మహారాష్ట్రలో నిర్వహించిన ర్యాలీని చూసీ ప్రధాని మోదీ, అమిత్ షా, బిజెపి ప్రభుత్వం తీవ్ర ఆందోళనకు గురైందని ఎద్దేవా చేశారన్నారు. మోదీ ప్రభుత్వం తీరు మార్చుకోవాలని ఓవైసీ హెచ్చరించారు.

## కాంగ్రెస్ అంటేనే గోల్డెన్ గ్యారంటీ..

మహారాష్ట్ర సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని విమర్శించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలకు అక్టోబర్ 6న రేవంత్ రెడ్డి లిఖిత పూర్వకంగా తన ఎక్స్ లో బదులిచ్చారు. 27 రోజుల్లోనే 22 లక్షల 22 వేల 67 మంది రైతులకు 17 వేల 869 కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతు రుణాలు త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు రేవంత్ .

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు

ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రసాద విక్రయశాల, శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్‌లో రద్దీ నెలకొంది.

## పదేండ్లలో కేసీఆర్ ఏనాడైనా
# సెక్రటేరియట్‌కు వచ్చారా..?

70 ఏండ్ల కిత్రం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన సాగర్ డ్యామ్ చెక్కుచెదరలేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం మూడేండ్లకే కుప్పకూలిపోయిందని విమర్శించారు. దేశానికి వెన్నుముక లాంటి వాళ్లు ఇంజినీర్లని.. మీరంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని పని చేయండని సూచించారు. మీరు కట్టిన ప్రాజెక్టులు వందల ఏండ్లైనా కూలొద్దన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తుంటే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు.

ఇక, మేం ఇచ్చిన నోటిఫికేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటుందని బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలకు కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చింది మీరే అయితే.. మరీ నియామక పత్రాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథలో ఏఈఈలుగా సెలక్ట్ అయిన 1473 మందికి ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్
# రెసిడెన్షియల్ స్కూళ్లు

గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నాం. త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు సరిగా లేవు. రాష్ట్రవ్యాప్తంగా 1,023 స్కూళ్లు ఉండగా.. వాటిలో ప్రస్తుతం 600కు పైగా సొంతభవనాలు లేవు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం"అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## జిల్లాల గ్రంథాలయ సంస్థలకు ఛైర్మన్లు వీళ్లే...

**హైదరాబాద్, అక్టోబర్ 6**
తెలంగాణలోని పలు జిల్లాల గ్రంథాలయ సంస్థలకు చైర్మన్లను నియమించింది ప్రభుత్వం. నిర్మల్ జిల్లాకు సయ్యద్ అర్జుమంద్ అలీ, సిరిసిల్లకు నాగుల సత్యనారాయణ, కరీంనగర్ కు సత్తు మల్లయ్య, రంగారెడ్డి ఎలుగుబంటి మధుసూధన్ రెడ్డి, వనపర్తికి జి.గోవర్ధన్ రెడ్డి, సంగారెడ్డి గొల్ల అంజయ్యను నియమించింది.అటు కామారెడ్డి మద్ది చంద్రకాంత్ రెడ్డి, మెదక్ సుహాసిని రెడ్డి, నారాయణపేట్ విజయ్ కుమార్, నాగర్ కర్నూల్ జి. రాజేందర్, వికారాబాద్ శేరి రాజేశ్ రెడ్డి, మహబూబ్ నగర్ మల్లు నర్సింహా రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాలకు నీలి శ్రీనివాసులను అపాయింట్ చేస్తూ ప్రభుత్వం జీవోలు విడుదల చేసింది.

# క్రీడల్లో గెలుపోటములు సహజం...

**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు...**
**ఉత్కంఠ పోరులో పోలీస్ టీం పై విజయం సాధించిన బయ్యారం ప్రెస్ క్లబ్...**
**రాణించిన గార్ల, బయ్యారం ఎస్ఐ లు తిరుపతి, జీనత్ కుమార్...**
**విజయ దుందుభి మోగించిన బయ్యారం ప్రెస్ క్లబ్...**
**మ్యాచ్ అనంతరం డీజే డాన్స్ లతో ఆడి పాడిన పోలీస్ మరియు మీడియా బృందం...**
**క్రీడలు ఆహ్లాదకరమైన స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయి...**
**గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్...**





**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 6/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గార్ల మండల పరిధిలోని శ్రీ వేట వెంకటేశ్వర ఆలయ క్రీడ ప్రాంగణంలో గార్ల,బయ్యారం సీఐ భూక్య రవికుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా మొదట గార్ల ప్రెస్ క్లబ్ పై విజయం సాధించిన పోలీస్ శాఖ తదుపరి ఫైనల్లో బయ్యారం ప్రెస్ క్లబ్ తో తలపడి హెూరా హెూరో పోరు కొనసాగించారు, ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో చివరకు బయ్యారం ప్రెస్ క్లబ్ పోలీస్ టీం పై అద్భుత విజయాన్ని సాధించి బహుమతిని ఎగరేసుకో పోయింది. ఈ టోర్నమెంట్ ఆశాంతం అద్భుతంగా రాణించిన బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోకిల తిరుపతి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపిక అయ్యారు. ఫైనల్లో అద్భుత విజయాన్ని చేజిక్కించుకున్న బయ్యారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను గార్ల బయ్యారం సిఐ రవికుమార్ అభినందించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు స్నేహపూర్వకంగా మరియు ఆహ్లాదకరమైన స్నేహం భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. టోర్నమెంట్ అనంతరం చక్కగా రాణించిన బయ్యారం మీడియా మిత్రులను అభినందిస్తూ మొదటి బహుమతి ప్రధానోత్సవం చేశారు.అలాగే మరికొన్ని విషయాలను ప్రస్తావిస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో ఈ క్రీడలు నిర్వహించి వారికి నివాళులర్పిస్తామని అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సర్కిల్ లో ఈ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం క్రీడలు ముగింపులో భాగంగా గార్ల బయ్యారం రెండు మండలాల మీడియా మిత్రులు సరదాగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సందడి వాతావరణాన్ని నెలకొల్పారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని క్రీడా టోర్నమెంట్ నిర్వహిస్తామని అందులో నాణ్యమైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తామని తెలియజేశారు.

## నిస్సహాయ స్థితిలో షేక్ బాబు

### 50 కిలోల బియ్యం అల్లం వినోద్ రెడ్డి వితరణ



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 06 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణం లోని 20వ వార్డు నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ బాబు అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితం కాగా విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి భరోసా ఇస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ చేసి అండగా నిలిచారు. అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న పై ఉన్న అభిమానం తో సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో మొహమ్మద్ సుభాన్ మొహమ్మద్ రజాక్ అన్ను తాజ్ బాబ బొడ్డు నరేష్ నూగిల్లా వీరేశం రాహుల్ పాల్గొన్నారు

## ఎల్అర్ఎస్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

### – జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 6 అక్షరం న్యూస్**

గ్రామ పంచాయతీలలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 10 లోపు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి మండలం లోని అప్పన్న పేట ఎల్ అర్ ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ విజిట్ ను డిపివో వీర బుచ్చయ్య, డీ ఎల్ పి వో వేణు గోపాల్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలు మార్లు దరఖాస్తుదారులకు ఫోన్ చేసినప్పటికీ సమర్పించని దరఖాస్తులను షార్ట్ ఫాల్ పెట్టి రివర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో పన్ను వసూలు చేయాలని, అక్టోబర్ నెలాఖరు వరకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పన్ను వసూలు చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, అక్టోబర్ నెలాఖరు వరకు సేగ్రిగేషన్ షెడ్ల ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలన్నారు. పంచాయతీలలో వ్యాపారం నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని పేర్కొన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీలత, సిబ్బంది ఉన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన...!

### సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి...

**మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 06(అక్షరం న్యూస్):**

ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో సైతం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు.. ఆదివారం పెద్ద శంకరంపేటలో చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు.. తెలంగాణ అభివృద్ధికి సైతం కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని వివరించారు.. సభ్యత్వ నమోదుకు యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఆమె పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జి లక్ష్మీ నరసయ్య.. నారాయణఖేడ్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి రవిశంకర్ .. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ రజినీకాంత్.. మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్.. శ్రవణ్ కుమార్ సుభాష్ జాడు రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు...



## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం






**జ్యోతి నగర్ అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్గదర్శకులు నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు ఆదివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 32వ డివిజన్ లో కార్పొరేటర్ అయిత శివకుమార్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ విజయఆనంద్ అన్ని స్వచ్ఛంద సంఘాలు పాల్గొనడం జరిగినది. ఈ యొక్క ఉచిత శిబిరానికి వచ్చినటువంటి పేషెంట్స్ మొత్తం సంఖ్య 400 వీరిలో 220 మందికి పైగా ఉచితంగా ఆపరేషన్ దసరా పండగ తర్వాత హైదరాబాదులోని శంకర శంకర ఐ విజయన్ సెంటర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిర్వహిస్తారు. స్వచ్ఛంద సంఘాలు 32వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్ కి శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే గత 20 సంవత్సరాల నుండి ప్రెస్ క్లబ్ లో పనిచేస్తున్నటువంటి దస్తగిరి అనే ఆఫీస్ బాయ్ కి అనారోగ్యంతో చాలా ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకొని వారికి ఆలయ ఫౌండేషన్ తరపున విజయఆనంద్ చేతుల మీదుగా 50 కిలోల రైస్ బాగ్ ఇవ్వడం జరిగింది ఆలయ ఫౌండేషన్ సభ్యులు మరియు అయిత దేవా పల్లె ప్రశాంత్ పల్లె క్రాంతి కుమార్ మరియు మిత్రులు పాల్గొన్నారు.

## సంఘటీత రంగం నిర్వీర్యమై, వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిపోయింది

**అసంఘటీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**
**అసంఘటిత రంగ కార్మికులకు అండగా నిలుస్తున్న సిపిఎం.**
**పాలడుగు భాస్కర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 6/అక్షరం న్యూస్...**

నూతన ఆర్థిక విధానాల అమలుతో అసంఘటిత రంగం నిర్వీర్యమై, వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిపోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. కార్మికులకు అండగా నిలిచి వారి హక్కులకై జరిగిన పోరాటం లో ఎర్రజెండా చాంపియన్ గా పోరాటం చేస్తుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో నిర్వహించిన సిపిఎం నాలుగు హమాలీ శాఖల మహాసభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ,హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ధరల పెరుగుదల కు పోరాటాలు చేయాలన్నారు. మహాసభ ముందుగా సిపియం జెండాను సినియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించారు. ఈ మహసభలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్,జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరి నాయక్ మండల నాయకులు వి. వెంకటేశ్వర్లు,కె. ఈశ్వర్ లింగం,యం. నాగమణి,నాయకులు అలవాల రామకృష్ణ, ఎస్. నాగరాజు, జి. వీరభద్రం, వి. ఇస్తారి,సర్వయ్య,ప్రవీణ్, సర్వర్, మల్లయ్య,కె మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**రామగుండంలో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ...**
**ఈ ప్రాంతంలో ప్రారంభం కానున్న విద్యుత్ ప్లాంట్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**






**జ్యోతి నగర్ అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ రైల్వే స్టేషన్ ఏరియా లో ఇటీవల నిర్మించిన మస్జీద్ ఏ ఉమర్ ఫరూఖ్ మసీదును ఎమ్మెల్యే చేతుల మీదుగా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మసీదులోని మత పెద్దలను ఆప్యాయంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరు ఎదగాలని ఆయన సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రారంభం కానున్న విద్యుత్ ప్లాంట్ లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆప్యాయత అనురాగాల మధ్య కలిసిమెలిసి ఉంటారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతోపాటు స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఈసంపల్లి అంజుల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరిశెట్టి సతీష్, పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్టే .

**–అమ్మ అంటే ప్రకృతి, ప్రకృతిని రక్షించడమే అమ్మ పూజ ..**
**– అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి**



**జ్యోతి నగర్ అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: ఎన్టీపీసీ టి టి ఎస్ లోని గణపతి మండపంలో. ఆదివారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ( ఏ బి ఎ పి ) తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు జనగామ తిరుపతి, సుజాత దంపతులు శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వానమామలై రామాచారి మరియు వారి శిష్యులు పూజారి జయేంద్ర సరస్వతి ప్రత్యేక పూజలు జరిపించారు .అమ్మవారు జ్ఞానదాయిని, మోక్షదాయిని, సర్వ విద్యా ప్రదాయిని అని అమ్మ అంటే ప్రకృతి అని ఈప్రకృతిని ప్రేమించడం, దానిని వికృతిని చేయక రక్షించడమే అమ్మపూజ అని, అదే మానవ ధర్మమని అన్నారు.ఈర్శ్యను , ఆసత్యం, అహింస, అధర్మం, దురాశను వదలడం, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం, దురాచారాలు, పాపాలు త్యజించి, పరస్త్రీని, పరధనాన్నీ కోరకుండా ఉండటం, ఆత్మస్థైర్యంతో సర్వకార్యాలనూ సాధించడం కోసం మరియు లోకకళ్యానార్థం శరన్నవరాత్రుల పూజలు జరుగుతాయి అని తెలిపారు.అలాగే ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆజగన్మాతను ప్రార్థించినట్లు ఏ బి ఎ పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. ఇక్కడ పూజల అనంతరం ఎ బి సి రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో, కాంట్రాక్టర్లు దాడి శ్రీనివాస్, ఏ రాజేశం ,పేరం రమేష్, ఎలిని నారాయణ, వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ రావు, కె రామాచారి, రమణారెడ్డి, ప్రభాకర్, మరియు భక్తులు అధికసంఖ్యలో మహిళలు పిల్లలు పాల్గొన్నారు

## లక్ష్యం కోసం నిరంతరం పోరాటం చేయాలి

**–గెలుపు,ఓటమి లు సహజం**
**–సింగరేణి ఎక్స్ ప్లోజీవ్స్ జీఎం డేబ్బూలల్ బైద్య**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 06 అక్షరం న్యూస్:**

మనము అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం పోరాటం చేయాలని సింగరేణి ఎక్స్ ప్లోజీవ్స్ జీఎం డేబ్బూలల్ బైద్య అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో ఆదివారం సాయంత్రం అండర్-16 క్రికెట్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. పెద్దపల్లి ఎస్.జి.ఎఫ్.టి కెప్టెన్, రత్నాపూర్ కు చెందిన పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో రెండు రోజులుగా సాగిన ఈ పోటీలలో పోటీలకు ముఖ్యఅతిథిగా జీఎం విచ్చేశారు. ప్రతి క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని అన్నారు. గెలిచిన సంతోష పడవద్దని, ఓడిన బాధ పడవద్దని అన్నారు. ప్రతిరోజు ఏ క్రీడలలో మనం అనుకున్న విధంగా సాధన చేయాలని ఆయన అన్నారు. మనము అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించి పోరాటం చేసి ఫలితం పొందాలన్నారు. ఫైనల్ లో గోదావరి ఖని జట్టు పై,సెంటినరీ కాలనీ జట్టు గెలుపొందింది. విజేతలకు జీఎం బైద్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్టీయూ ఫ్యాకల్టీ బుద్ధుల రవీందర్ సీనియర్ పాత్రికేయులు పీవీరావు,బుర్ర. తిరుపతి,చిందం రమేష్,పీఈటీ శేఖర్ తో పాటు తన్నీరు ప్రదీప్,సందేవేన కుమార్, సాంబటూరి జగ్గూ,సెంటినరీ కాలనీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావు,కృష్ణవేణి కెప్టెన్ ఆర్.యస్వంత్, పాల్గొన్నారు.



## కర్షక రత్న అవార్డ్ అందుకున్న యాదగిరి శ్రీనివాస్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 06 అక్షరం న్యూస్:**

బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగంలో కర్షక రత్న జాతీయ అవార్డు కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ కు అందజేశారు. తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ దక్షిణ భారతదేశ ఎనిమిదవ సాహిత్య సమ్మేళనం లో అందజేశారు. నేర్చుకున్న చదువును సొంత పొలంలో పాటిస్తూ, భూమి సారం కాపాడుకుంటూ వారసత్వ దేశవాళీ వరి విత్తనాలను భావితరాలకు అందించాలనే తపనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేస్తున్న వ్యవసాయం చాలా గొప్పదని అకాడమీ వారు ప్రశంసించారు. వ్యవసాయం శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తూ ఉన్నత చదువులకు కొరకు దీర్ఘకాలిక సెలవులో ఉన్నప్పటికీ సహజ వ్యవసాయంలో ఈయన కృషి అభినందనీయమని...వ్యవసాయంలో ముఖ్యమైన భూమిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించడమే కాక ప్రస్తుత తరానికి మంచి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఉండాలని.. పురుగు మందులు విష రసాయనాలు వాడకంలో నియంత్రణ పాటించాలని ప్రకృతి కాపాడితేనే అది మనలను కాపాడుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు...

## శ్రీజ న్యూట్రిషన్ సెంటర్లో షీ టీం అవగాహన సదస్సు



**జ్యోతి నగర్ అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ ఏ ఎస్ మల్లన్న గా ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టిపిసి కృష్ణానగర్ లోని శ్రీజ న్యూట్రిషన్ అండ్ ఫిట్నెస్ సెంటర్ లో షీ టీం అవగాహన సదస్సు జరిగింది. షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్ మరియు న్యూట్రిషన్ సెంటర్ సీనియర్ వెల్నెస్ కోచ్ కే. ప్రేమలత పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**నిర్మాణ కమిటీ అధ్యక్షులు పానుగంటి రాధ...**





**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 6/అక్షరం న్యూస్...**

తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రతో నిర్మించబోయే సినిమాలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని చిత్ర నిర్మాణ కమిటీ అధ్యక్షులు పానుగంటి రాధ విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో విశ్వ న్యాయవాద కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం పానుగంటి రాధా మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాల చరిత్రను ఎక్కించనున్నట్లు ఆయన తెలిపారు.గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా వెంకటరెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, తోట కొండలరావు, ముద్దోదు నరేష్ తదితరులు సహాయ నిర్మాతలుగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సమావేశంలో చిత్ర సహాయ నిర్మాతల జిల్లా చైర్మన్ గుగులోత్ సక్రు, న్యాయవాది విశ్వ జంపాల, కమిటీ కార్యదర్శి గిన్నారపు మురళి తారక రామారావు, ఐ ఎన్ టి యు సి నాయకులు దికొండ రాము, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ఆర్టిస్టు ఎట్టి రాము , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి కృష్ణ గౌడ్, కత్తి సత్యం గౌడ్, మీగడ శ్రీనివాస్, శ్రీనివాస్, అంకెపాక కిరణ్ కుమార్, ఇమ్మడి వెంకన్న, బాదం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆరిఫ్

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 6 అక్షరం న్యూస్**

పెద్దపల్లి వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొహమ్మద్ ఆరిఫ్ అలీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ మస్రత్, ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ బాలాజీ సింగ్, ఉపాధ్యక్షులుగా అజయ్, జాయింట్ సెక్రటరీగా చంద్రబాబు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ ఆరిఫ్ అలీ మాట్లాడుతూ వ్యాన్ ఓనర్స్ కు సమస్యల రాకుండా చర్యలు చేపట్టడంతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాడుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి పలువురు పూలమాలలు వేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# బాలకృష్ణన్ కమీషన్ పదవీకాలం పొడిగించాలి

### దళిత ముస్లింలకు, క్రిస్టియన్లకు ఎస్సీ హొదా కల్పించాలి జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు : ఎండీ.యాకూబ్ పాషా

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.06/ అక్షరం న్యూస్**

దళిత ముస్లింలకు, దళిత క్రిస్టియన్లకు వారి స్థితిగతులను అధ్యయనం చేసి ఎస్సీ హొదా కల్పించడానికి ఏర్పాటు చేయబడిన జస్టిస్ బాలకృష్ణన్ కమీషన్ పదవి కాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో కేంద్రాన్ని కోరారు. 1950 ప్రెసిడెన్సీయల్ ఆర్డర్ ద్వారా హిందూ మతంలోని దళితులకు ఎస్సీ హొదా, 1956లో సిక్కులకు, 1990లో బుద్ధిస్టులు ఎస్సీ హొదా కలిగి ఉండగా.. వీరి కంటే ముస్లింలు, క్రైస్తవులు వెనుకబడి ఉన్నారని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో బీసీ-ఈలో కొన్ని జన సముదాయాలు ఎస్సీ హొదాలను కలిగి ఉన్నారని గుర్తు చేశారు. ముస్లింలు, క్రైస్తవులను సైతం ఎస్సీ హొదా కల్పించాలని కొంతమంది సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు కమీషన్ వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దాంతో కేంద్ర ప్రభుత్వం కమీషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952, సెక్షన్ 3 ప్రకారం కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.ఎన్.బాలకృష్ణన్ నేతృత్వంలో కమీషన్ ఏర్పాటు చేసింది. ఆ కమీషన్ వేసి నేటికి(అక్టోబర్ -06) రెండు సంవత్సరాలు గడిచినను కమీషన్ కు కేంద్ర ప్రభుత్వం నేటి వరకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదని, దీని కారణంగా విచారణ పూర్తి స్థాయిలో జరగనందున ఆ కమీషన్ గడువు పెంచి దేశవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అధ్యాయనం చేసి దళిత ముస్లింలకు, దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హొదా కల్పించేలా తగు చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎండీ.యాకూబ్ పాషా కోరారు.



## చెత్త చెదారం తొలగింపు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 06 అక్షర న్యూస్:**

కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చెత్తాచెదారాన్ని ఆదివారం తొలగించారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ని ఇసుకదారి వద్దగల వైకుంఠధామం పక్కకు గ్రామంలోని చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ వారు వేసేవారు. దీంతో చెత్తాచెదారం కుప్పలు కుప్పలుగా పేరుక పోయింది. దీంతో ఆ ప్రాంతం నుండి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు. దుర్వాసన భరించలేక ఎన్నోమార్లు అధికారులకు తెలియజేయడం జరిగింది. దీంతో మండల అధికారులు డంపు యార్డును జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ ప్రక్కన గల సోలార్ కేంద్రం వద్ద డంపు యార్డును ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం నుండి ఇక్కడి చెత్తను డంపు యాడ్ కు గ్రామపంచాయతీ సిబ్బంది లారీల ద్వారా తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు . అలాగే పోచమ్మ కుంట వద్ద గల చెత్తాచెదారని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 6 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం అందుగులపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన వేముల లక్ష్మయ్య (50) అనే కేశోరాం ఉద్యోగి మృతి, భార్య మహేశ్వరితో కలిసి సద్దుల బతుకమ్మకు టేకుపువ్వు కోసం టీవీఎస్ మోపెడ్ పై దేవునిపల్లికి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.



## 139 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 6 అక్షరం న్యూస్**

అంతర్గాం మండలం కుందన పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 139 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పౌరసరపాల శాఖ అధికారులు పట్టుకున్నారు.పిడిఎస్ బియ్యం అక్రమ మళ్లింపుపై విశ్వసనీయ సమాచారం అందుకున్న ప్రధాన కార్యాలయం మరియు రవీందర్ డిప్యూటీ తహశీల్దార్‌కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం 5న అంతర్గాన్ మండలం కుందన్‌పల్లి గ్రామంలో 139 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని శనివారం రాత్రి పట్టుకొని నక్కా జితేంద్రపై 6ఎ కేసు నమోదు చేశారు. .అల్లెంకి వీరన్, 3.జీడి శ్రీనివాస్‌పై కూడా అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు ఉంది. మరియు వాహనంతో పాటు పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుమారు 12 లక్షల విలువ చేసే రేషన్ బియ్యాన్ని పౌరసరపాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు

## ఆర్థిక సహాయం అందచేత



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 6/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామానికిచెందినమహమ్మద్ ముక్తార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గత కొన్ని రోజులుగాఅనారోగ్యకారణాలతో బాధపడుతున్నాడువిషయాన్ని తెలుసుకు న్న మాజీమున్సిపల్ చైర్మన్ కుడుముల స త్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలమేరకు అతనిఇంటికివెళ్లి పరామ ర్శించి ఆరోగ్య విషయాలనుతెలుసుకున్నా రు అనంతరం తనవంతుసహాయంగా అత నికి10 వేలరూపాయలనుఅందచేసితన ఔ దార్యాన్నిచాటుకున్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి మాజీజడ్పీటీసీలు ఉషాగౌడ్ సామెల్ కాంగ్రెస్ నాయకులుశ్రీనివాస్ రెడ్డి సంజీవ్ రెడ్డి పద్మా రావ్ యాసిన్ అమృత్ రమా గౌడ్ నారాగౌడ్ పాండుహాజీపాషా తదిత రులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## చెరువులో పడి వ్యక్తి మృతి

**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 06(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామం లో దానగుంట చెరువులో పడి వ్యక్తి మృతి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చిరులో నుండి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం పంపించారు ఎస్ఐ జి అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కనగర్తి గ్రామానికి చెందిన

పెరిక మొండి వయసు 60 సంవత్సరాలు అనే వ్యక్తి గత 15 సంవత్సరాల నుండి భార్య చనిపోవడంతో ఇద్దరు పిల్లలు కూతురుకు వివాహం చేసి అత్తారింటికి పంపించడం జరిగిందని కూతురు తోటి ఇప్పటివరకు తనకు ఇలాంటి సంబంధం లేకుండా ఉంటున్నాడని కొడుకు హైదరాబాదులో ఏదో ఉద్యోగంలో చేస్తున్నాడని గత 15 సంవత్సరాల క్రితం భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉంటూ గ్రామంలో ఉండేవాడని ఉన్న రోజు తిని లేని రోజు ఉపవాసం ఉండే వ్యక్తిని అనుకోకుండా చెరువులోకి బహిర్భూమికి వెళ్లి దానకుంట చెరువులో పడి మృతి చెందాడని కూతురు దుబాసి రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు



## కళాకారులను ప్రోత్సహించుడే తమ ధ్యేయం.

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 06 అక్షరం న్యూస్:**

గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడమే తమ ప్రథమ ధ్యేయమని ప్రముఖ గ్యాంగ్ మాస్టర్ పులిపాక దేవా అన్నారు. ఆదివారం గోదావరిఖని రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో బిట్టు బిట్టు డాన్స్ అకాడమీ వారి బహుమతి ప్రధానోత్సవం విజయదశమి అవార్డుల ప్రధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో కళాకారులు ఉన్నారని వారిని ప్రోత్సహించేందుకే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గోదావరిఖని ప్రాంతం నుండి వర్షిని జాను లిరి టోనీ సిరి రావుల చారి తదితరులు తమ ప్రోత్సాహంతోనే నేడు ఉన్నత శిఖరాలకు అధిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రామస్వామి వీర్ల ప్రశాంత్ కన్ క సునీల్ బిరం రాజు ఎండి జావేద్ గౌతమ్ విజయ్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ పేరుతో నాటకాలు ఆపాలి

### పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించండి
### కుంటుపడిన పాల్వంచ అభివృద్ధి
### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్.06/ అక్షరం న్యూస్ :పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించి చిత్తచుద్ధి చాటుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ సవాలు విసిరారు. ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచను జంట నగరాలుగా చేస్తామంటున్నారు... కానీ ఎవరి కోసం జంట నగరాలుగా చేస్తారు...? మీ మాటలు ఎలా ఉన్నాయంటే అమ్మకు గాజులు కొని ఇవ్వనివాడు పిన్నమ్మకు పట్టుచీర కొనిస్తా అన్నట్టు ఉందని యెర్రా కామేష్ విమర్శించారు. కార్పొరేషన్ చేస్తామనడం హాస్యాస్పదని, చిత్తశుద్ది ఉంటే పాల్వంచ మున్సిపాలిటీ కి యుద్ధప్రాతిపదికన ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోండని పేర్కొన్నారు. ప్రతీ నాయకుడు ఎన్నికల్లో పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీలు, వాగ్దానం చేయడం తీరా గెలిచాక ఆ విధంగా ఆలోచన చేయకపోవడం పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు. గ్రేట్ 2 మున్సిపాలిటీగా ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా, కోట్ల రూపాయల ఆదాయం సమకూరుస్తున్నా కానీ ప్రజల ఆరోగ్యాలకు ప్రధానంగా కావలసిన డంపింగ్ యార్డ్ కోసం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. డంపింగ్ యార్డ్ కు వెళ్లే వాహనాలను స్థానికులు నిలిపివేయడంలాంటి ఘటనలు కూడా ఉన్నాయని, ఎన్ని అడ్డంకులు వచ్చినా చెత్తను తరలిస్తున్నారన్నారు . చెత్తను తరలించే కార్మికులకు జీతాలు అందడం లేదన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు లో స్వచ్ఛభారత్ డ్రైవర్లకు, హెల్పర్లకు జీతాలు ఇస్తున్నారు... కానీ పేదల పక్షాన పోరాడుతామనే నాయకులు పాల్వంచలో మాత్రం జీతాలు ఇప్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. లక్షల రూపాయల నిధులను వెచ్చించి రోడ్లను వేస్తున్నారు కానీ డ్రైనేజ్ మరుస్తున్నారని ఆరోపించారు. పాల్వంచ మున్సిపల్ ఎన్నికలు జరిపించేలా ప్రభుత్వం పై ఇత్తిడి తెచ్చి ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ వెంకటేష్, టంగు శ్రీను ,బత్తుల వాసు, పసుపులేటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మూసి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని







**హైద్రాబాద్ / చైతన్యపురి / అక్టోబర్ 6 / అక్షరం న్యూస్ : -**

: చైతన్యపురి డివిజన్ నందు మూసి పరివాహక ప్రాంతాలను సందర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు . ఈ సందర్భంగా మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి ప్రజలు భయాందోళన గురవుతున్నారని ప్రభుత్వం తన వైఖరి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని మూసి సుందరీకరణ కోసం హైడ్రా ప్రాజెక్టును తీసుకోవచ్చారా లేదా వరద ప్రభావిత ప్రాంతాలకు ముప్పు వాటిల్లకుండా ఉండటానికి తీసుకోవచ్చారా, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైన చోట ఈ హైడ్రాన్ ఉపయోగిస్తున్నారా అనే సందేహం ప్రతి ఒక్కరిలో ఉందని దీనిపై ప్రభుత్వం స్పందించి ఒక వైట్ పెపర్ ను విడుదల చేయాలని అసలు మూసి పరివాహక ప్రాంతాల్లో ఎన్ని లక్షల ఇల్లు ఉన్నాయి, ఎక్కడ వాటిలో ముప్పుకి గురవుతున్నాయి అనేది గుర్తించాలని అదేవిధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురి అయినట్లయితే అక్కడ నివసిస్తున్న పెద వారికి జీవో నెంబర్ 58 ప్రకారం క్రమబద్ధీకరణ చేసి వారికి అప్ప చెప్పాలని జీవో నెంబర్ 59 ప్రకారం మధ్య తరగతికి పైబడిన వాళ్ళు ఉంటే ప్రభుత్వం సిస్తూ ప్రకారం వారి నుండి కొంత వసూలు చేయొచ్చు గాని నిర్దాక్షిణ్యంగా ఏళ్ల తరబడి నివసిస్తున్న మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను భయాందోళన గురి చేయవద్దని ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం పై ఒక అపనమ్మకం ఏర్పడుతుందని వారు తెలియజేశారు. ఏదేమైనా హైడ్రా పేరుతో ప్రజలను భయాందోళన గురి చేయవద్దని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, కలని పెద్దలు శ్రీనివాస్, అశోక్, మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు రాక అల్లాడుతున్న ప్రజలు.



**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలలో మంచినీటి కష్టాలు మొదలైనాయి సెప్టెంబర్ ఒకటో తారీకు నాడు వచ్చిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్లను ఇప్పటివరకు రిపేరు చేయించలేని కారణంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు కాకరకాయ హస్నాబాద్ రఘునాధపాలెం పైనంపల్లి జూపెడ కాకరవాయి పైనంపల్లి సోలిపురం శుద్ధ వాగు తండా ఏనుకుంట తండా అన్ని గ్రామ పంచాయతీలకు మంచినీటి సరఫరా నిలిచిపోయి ఉన్నది కానీ ఇప్పటివరకు నెల రోజులు గడిచిన ఆ పైపులైను రిపేర్లు చేయించలేకపోయినారు దాని కారణంగా గ్రామపంచాయతీలలో మంచినీటి సౌకర్యాలు లేకుండా ఉన్నాయిఏ గ్రామానికి మంచినీటి సమస్య ప్రధాన సమస్యగా మారింది ప్రభుత్వాధికారులకు చెప్పిన గాని ఏ ప్రభుత్వాధికారి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు కొన్ని గ్రామాలలో అయితే గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా మంచినీటి సరఫరా జరిపించుకుంటున్నారు ఈరోజు బీరోలు మేజర్ గ్రామపంచాయతీలో సగం ఊరికి వాటర్ సప్లై అవుతుంది. మరో సకం ఊరికి వాటర్ సప్లై అవ్వట్లేదని గ్రామస్తులు తెలియపరిచినారు ప్రధానంగా ఎస్సీ కాలనీకి సంబంధించి గత నెల రోజుల నుంచి గ్రామపంచాయతీలో ఉన్న బోర్ల ద్వారా కూడా నీరు అందించలేకపోతున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా గాని పట్టించుకోవటం లేదని వారు విన్నవించుకుంటున్నారు నెలరోజుల నుండి తాగునీరు లేక ఇక్కడ ఉన్న బోర్ల ద్వారా నీటిని తీసుకొని ఆ బోరు లో వచ్చే వాటరు మురుగువాసనతో అందులో పురుగులు నానా రకాల క్రిమి కీటకాలు తో వస్తున్నాయని వాటిని వాడడం ద్వారా మాకు వ్యాధులు సంభవిస్తున్నాయని ఇక్కడ గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి కనీసం మాకు ఊర్లో ఉన్న మోటార్ పంపుల ద్వారానైనా నీటిని సప్లై చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

## నూతనగృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 6/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డి పేట మండలకేంద్రంలోని కన్నారెడ్డిగ్రామం లో ఆదివారం జరిగిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయిబాబా నూతన గృహప్ర వేశ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి హాజర య్యారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నా యకులు హాఫీస్ పటేల్ కాశీరాం నాగం ప రంధాములు తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలి

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)**

కామేపల్లి: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోవింద్రాల బంజారా పండితాపురం కొత్త కాలనీ సెంటర్ లో ఏర్పాటు చేసిన గౌరమ్మకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిమగల అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆ దిశగా అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డు లక్ష్మీనారాయణ. నరసింహ చారి. భీమా నాయక్. గోపి సత్యనారాయణ. గంగారపు సైదులు. గొడవర్తి రామారావు. గంగారపు అప్పయ్య. నాగరాజు. మేకల మల్లికార్జునరావు. భూక్య నాగేంద్రబాబు, కిసన్, ఉపేందర్, రవి, వీర నాగులు రామ.శివాజీ, నగేష్, వినయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## లారీ డ్రైవర్ ని వర్ణించిన ఉపాధ్యాయుడు ఉద్యోగం..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో పూర్ణ కంటి రామారావు తండ్రి పేరు కృష్ణయ్య , తెలంగాణ ప్రభుత్వం వెలువడించిన డీఎస్సీ ఫలితాలలో, ఎస్సీ కేటగిరికి సంబంధించి, ఎస్జీటీ పోస్టు లో152 వ ర్యాంకు సాధించి,68. 33. నిష్పత్తి తో ఉద్యోగం సంపాదించారు. దీనికిగాను , రామారావు మాట్లాడుతూ, పేదరికంలో ఉండి కూడా మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు ముందుగా వారి కృతజ్ఞతలు తెలియజేశారు ,అలాగే నాకు ఉద్యోగం, రావడానికి సహకరించిన మా గ్రామస్తులందరికీ, చదువు నేర్పిన ఉపాధ్యాయులు అందరికీ, ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు, రామారావు చదువు అయిపోయిన నిమిత్తం లారీ డ్రైవర్ గా వృత్తి కొనసాగిస్తున్నారు, పేదరికం అడ్డు కాదు చదువుతో ఏదైనా సాధ్యమైనా నిరూపించాడు. రామారావుఉద్యోగం రావడంతో గ్రామస్తులు బంధువులు హర్షణ వ్యక్తం చేశారు, సందర్భంగా అన్నారుగూడం అ ర్ సిఎం చర్చిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సన్మాన కార్యక్రమంలో తల్లాడ లూర్ధుమాత విచారణ సహాయ గురువులు ఫాదర్. ఫ్రాన్సిస్ సంఘ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు ఇబ్బందులు పడకుండా చర్యలు : కౌన్సిలర్ ఉషారాణి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 06/ అక్షరం న్యూస్ :**

బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని స్థానికంగా ఉన్న గొల్లబావికి పెయింటింగ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధానంగా బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వచ్చే మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చొరవ చూపాలన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేయాల్సిన కనీస మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, అరుణ్, పెయింటర్ బ్రహ్మం, జనార్దన్, సునీత పాల్గొన్నారు.



## దాతల సహకారంతో ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాం -మల్లేష్ యాదవ్



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 06(అక్షరం న్యూస్)**

గడిచిన రెండు సంవత్సరాల కాలంలో అనేక మంది దాతలతో ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని మల్లికార్జున స్వామి చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కమిటీ డైరెక్టర్ లతో సమావేశ నిర్వహించి ఇప్పటివరకు చేసిన పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశం యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు చైర్మన్ గా చేసిన సమయంలో బంగారు పోచమ్మ,మదన పోచమ్మ, కోనేరు నిర్మాణ కార్యక్రమాలను, అదేవిధంగా వీరభద్ర స్వామి ఆలయం నిర్మాణము దాత, రేపాక బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్ల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికామని అంతేకాక జిన్నా శ్రీనివాస్ రెడ్డి దాత సహాయంతో సుమారుగా 60 లక్షల రూపాయలతో గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు,నిర్మాణాలకు మా వంతు కృషి చేశామన్నారు.ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆలయ డైరెక్టర్లు ఎవరి వంతు వారు కృషి చేశారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు దాసరి రాజయ్య, కనికి రెడ్డి సతీష్,శ్రీకాంత్ గౌడ్,పరుపాటి నరేందర్ రెడ్డి,మొండయ్య. కర్రె,కుమార్, బత్తుల రమేష్,చింతం మొగిలి, వెంకటస్వామి తో పాటు రాపర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్ తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 06/ అక్షరం న్యూస్ :**

నవరాత్రుల్లో అమ్మవారి భక్తిలో మనస్సు ఎంతో ఉల్లాసంగా, ప్రశాంతంగా ఉంటుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 18 వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ లు అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కిస్మత్ పూర్ లో దుర్గామాత ఆలయం దగ్గర దుర్గమాత పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్‌తో కలిసి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ సాగర్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, నాయకులు గోకరి జగదీశ్వర్ గౌడ్, సంగారెడ్డి, శేఖర్ ముదిరాజ్, అంతారం నరేష్, చేగూరి రాజు, సుమన్ గౌడ్, భుజంగరావు, రవీందర్, చేగూరి కుమార్, హెచ్ రాజు, గ్రామ ప్రజలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్లు, కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 06/ అక్షరం న్యూస్ :**

అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కే.రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీలో కొలువైన దుర్గా దేవి అమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో నాల్గవ రోజు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలపై నిషేధం

**అమ్మినవారు రూ. 50 వేలు కట్టాల్సిందే**

**గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 6/అక్షరంన్యూస్:**

అక్రమ మద్యం అమ్మకాలపై నిషేధంవిధిస్తూఎల్లారెడ్డి మండలపరిధిలో ని ఆజామాబాద్ గ్రామంలో గ్రామస్తులు ఏక గ్రీవ తీర్మానంచేశారు మద్యంఅమ్మకాలతో గ్రామంలో గొడవలుజరగడంమధ్యానికి బా నిసై ఎన్నో కుటుంబాలురోడ్డునపడుతున్నా యని గ్రామస్తులు ఏకమై ఆదివారం సమా వేశాన్ని ఏర్పాటుచేసుకొనిఏకగ్రీవ తీర్మానం చేశారుగ్రామంలో ఎవరైనా మద్యం విక్రయి స్తే 50 వేల జరిమానా విధిస్తామని హెచ్చ రించారు



# రైతులందరికీ రుణ మాఫీ చేయాలి....!

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి.**
**తెలంగాణ రైతుల భూభాగంలో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలి**
**సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**
**ప్రజా పోరాటాలే జెండాలుగా శాంతినగర్ ఎంపీ కాలనీ శాఖా మహాసభలు**

**భద్రాచలం అక్టోబర్ 06 (అక్షరం న్యూస్)**

పట్టణంలోని స్థానిక సమస్యలను అధ్యయనం చేసి ప్రజలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలను రూపొందించటమే ప్రధాన ఎజెండాలుగా సిపిఐఎం శాఖా మహాసభలు కొనసాగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని శాంతినగర్, ఎంపీ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీ శాఖా మహాసభలు జరిగాయి. ఈ మసభలో ప్రారంభ సూచకగా ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం. వి. ప్రసాద్ జెండా ఆవిష్కరించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి .నర్సారెడ్డి మాట్లాడుతూ శాంతినగర్ పరిసర ప్రాంతాలలో అత్యధికులు రైతు కుటుంబాలే వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన రుణమాఫీ పథకం భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న అనేకమంది రైతులకు రుణమాఫీ అవ్వటం లేదని ఆరోపించారు. ఎటువంటి నిబంధన లేకుండా ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ మాట తప్పి అనేక రకాల కొర్రీలు పెట్టి రుణమాఫీ ప్రక్రియను గాలికి వదిలేస్తుందని అన్నారు. పట్టణవ్యాప్తంగా 20 వార్డుల పరిధిలో సిపిఐఎం నివాస ప్రాంతా శాఖ మహాసభలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణాలు కొనసాగుతున్నాయని స్థానిక సమస్యలపై పూర్తిస్థాయిలో పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేసి ఈ మహాసభలలో పోరాటాలను రూపొందించుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలు మార్చుకోకపోతే భవిష్యత్తులో పోరాటాలు తప్పవని నర్సారెడ్డి హెచ్చరించారు.

ఆంధ్ర భూభాగ రైతులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలి.

గడ్డం స్వామి సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి

సరిహద్దు సమస్యలను చూపించి తెలంగాణ ప్రాంత రైతుల భూభాగములో విద్యుత్ స్తంభాలు అధికారులు వేయకపోవడం దుర్మార్గమని వెంటనే విద్యుత్ అధికారులు తెలంగాణ రైతులకు చెందిన ఆంధ్ర భూభాగంలో సర్వే చేసి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఉచిత అందించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. శాంతినగర్ ఎంపీ ఏ ఎస్ ఆర్ కాలనీ మహాసభల సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు



పూర్తయినప్పటికీ భద్రాచలం పట్టణంలో ఇంకా విభజన సమస్యలు వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ప్రభుత్వాలు అడ్డగోలుగా విభజించిన ఫలితంగా తెలంగాణ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులు తెలంగాణ ప్రాంతం వారు కావడంతో ఆంధ్ర అధికారులు ఆ భూములను పట్టించుకోవడంలేదని భూములు ఆంధ్రాలో ఉండటంతో తెలంగాణ రైతు అధికారులు సైతం అదే విధానాన్ని కొనసాగించడంతో రెండు వైపుల నుండి ఈ ప్రాంత రైతులు నష్టపోతున్నారని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రుణమాఫీ కాక ఆందోళన ఉన్న రైతులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రభావంతో వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొంటున్నాయని ఆయన అన్నారు. భద్రాచలం ట్రాన్స్కో అధికారులు వెంటనే ఆ భూభాగాలను సందర్శించి స్తంభాలు వేయాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యం.వి.స్.నారాయణ, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాసరావు, నాయకులు ఏసక్కుబాయి ఎస్కే నభి, పుష్పలత, సుశీల, యస్.కె.యాకుబి, బి.సత్యనారాయణ, అధికారపు శ్రీనివాసరావు, సత్య, డి. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## భోపాల్‌లో రూ.1,814 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

**907 కేజీల మెఫెడ్రోన్ సీజ్ చేసిన గుజరాత్ ఏటీఎస్**



అహ్మదాబాద్, అక్టోబరు 6: దేశ రాజధాని ఢిల్లీలో రూ.6,500 కోట్ల విలువైన డ్రగ్స్ కుంభకోణం కలకలం ఇంకా సర్దుమణక ముందే.. భోపాల్‌లో మరో మాదకద్రవ్యాల వ్యవహారం వెలుగుచూసింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ శివార్లలోని ఓ ఫ్యాక్టరీలో రూ.1,814 కోట్ల విలువైన మెఫెడ్రోన్ (ఎండీ), దాని ముడిసరుకు భారీస్థాయిలో పట్టుబడింది. బగ్రోడా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న ఫ్యాక్టరీలో శనివారం గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీలోని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో ఘన, ద్రవ రూపాల్లో ఉన్న 907.09 కేజీల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు ఆదివారం వెల్లడించారు. సోదాల సందర్భంగా అమిత్ చతుర్వేది (57), సన్యాల్ ప్రకాశ్ బానె (40) అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

## ఇజ్రాయెల్‌తో ఉద్రిక్త పరిస్థితులు..

**అన్ని విమానాలను రద్దు చేసిన ఇరాన్**



ఇజ్రాయెల్ తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ ఈరోజు అన్ని విమానాలను రద్దు చేసింది. ఇరాన్ కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 9 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఈ నిర్ణయం అమలులో ఉండనుంది.లెబనాన్ సైతం ఇదే నిర్ణయం తీసుకుంది. రాజధాని బీరుట్ నుంచి అన్ని విమానాలను రద్దు చేసింది. ఇజ్రాయెల్ ఏ సమయాన దాడి చేస్తుందన్న ఊహాగానాల నేపథ్యంలో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల ఇరాన్ 200 బాలిస్టిక్ మిస్సైళ్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. దీంతో ఇరాన్ పెద్ద తప్పుచేసిందని, మూల్యం చెల్లించుకుంటుందని, ప్రతీకార దాడి తప్పదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్న విషయం తెలిసిందే. దానికి తోడు గత అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ భీకర దాడి చేసి 1200 మందిని హతమార్చి నేటికి ఏడాది. ఈ రెండు సంఘటనల నేపథ్యంలో ఏ క్షణమైనా ఇజ్రాయెల్ తమ దేశంపైకి దాడికి దిగవచ్చని, ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం.. ఐదుగురు మృతి!

చెన్నై: తమిళనాడులోని చెన్నై మెరీనా బీచ్ లో విషాదం చోటు చేసుకుంది. భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించిన 'మెగా ఎయిర్ షో' ను వీక్షించేందుకు లక్షలాది సందర్శకులు పోటెత్తారు.

తిరుగు ప్రయాణంలో ఎక్కడికక్కడ రద్దీ ఏర్పడటంతో వారంతా తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఉక్కపోత, ఎండవేడిమి తాళలేక నలుగురు సొమ్మసిల్లి ప్రాణాలు విడిచారు. మరొకరు గుండెపోటుతో మృతి చెందారు. అస్వస్థతకు గురైన దాదాపు 230 మందిని చెన్నైలోని 3 ఆసుపత్రులకు తరలించారు. మృతులు శ్రీనివాసన్, కార్తికేయన్, జాన్‌బాబు, దినేశ్‌గా పోలీసులు గుర్తించారు. ఎయిర్ షోకు దాదాపు 13 లక్షలమందికి పైగా సందర్శకులు హాజరైనట్లు అంచనా.

మధ్యాహ్నం ఒంటిగంటకే ప్రదర్శన ముగిసినప్పటికీ.. సాయంత్రం వరకు ట్రాఫిక్ కొనసాగింది. క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా ఆసుపత్రులకు తరలించేందుకూ ఇబ్బంది ఎదురైంది. చెన్నైనుంచే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలిరావడంతో.. మెరీనా బీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రో స్టేషన్, వెళచ్చేరి వద్ద ఉన్న ఎంఆర్‌టీఎస్ రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. షో ముగిసిన అనంతరం తిరుగుప్రయాణం కోసం వేలాది మంది ఒక్కసారిగా స్టేషన్‌లకు చేరుకోవడంతో.. ప్లాట్‌ఫాంలపై నిలబడేందుకూ వీల్లేని పరిస్థితి ఏర్పడింది. అన్నా స్క్వేర్‌లోని బస్‌స్టాప్‌కు సందర్శకులు పోటెత్తారు.

## 'దసరా తర్వాత సిద్ధరామయ్య రాజీనామా..!' భాజపా ఆరోపణలు



మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల వ్యవహారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ను ముప్పతిప్పలు పెడుతోంది.దీంతో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ప్రతిపక్ష భాజపా డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే కాషాయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. దసరా తర్వాత సిద్ధరామయ్య తన సీఎం పదవికి రాజీనామా చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు.. షెడ్యూల్‌కు ముందే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని జేడీఎస్ నేత, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పేర్కొన్నారు.

"తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని రోజూ మీడియా ముందుకు వచ్చి చెప్పుకోవాల్సినంత దారుణంగా సిద్ధరామయ్య పరిస్థితి దిగజారింది. కొందరు మంత్రులు కూడా ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. మరోవైపు.. సీఎం మాత్రం సీనియర్ మంత్రి సతీశ్ జర్కిహోళిని దిల్లీకి పంపారు. సీఎం రాజీనామాపై కాంగ్రెస్ అధిష్ఠానంలో తీవ్ర మంతనాలు సాగుతున్నట్లు సమాచారం ఉంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. ఆయన ఏ క్షణమైనా పదవికి రాజీనామా చేయడం ఖాయం. దసరా తర్వాత ఇది జరగొచ్చు" అని మైసూరులో మీడియాతో మాట్లాడుతూ విజయేంద్ర వ్యాఖ్యానించారు.

ముడా స్కామ్.. సిద్ధరామయ్యపై మరో ఫిర్యాదు

చన్నపట్నలో జరిగిన జేడీఎస్ సమావేశంలో కుమారస్వామి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎన్నికల కోసం 2028 వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని, హస్తం పార్టీ దుశ్చర్యల వల్ల ఎన్నికలు ముందుగానే రావొచ్చన్నారు. ఇదిలా ఉండగా.. 'ముడా' భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారని సీఎం సిద్ధరామయ్య ఆరోపణలు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ఆయనపై లోకాయుక్త ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ ఎఫ్ఐఆర్‌ను పరిగణనలోకి తీసుకుని ఈడీ కూడా మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది.

## యువతిని హత్య చేసి.. రేప్ సీన్ క్రియేట్ చేసిన కి'లేడీ' అరెస్ట్

హైదరాబాద్: యువతిని హత్య చేసి.. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు హత్యాచారం జరిగినట్టు రేప్ సీన్ క్రియేట్ చేసిన కిలాడీ లేడీని కూకట్‌పల్లి పోలీసులు కటకటాల వెనక్కి పంపారు.

గత నెల 30న దారుణహత్యకు గురైన ప్రియాంక (20) కేసును పోలీసులు ఛేదించారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను బాలానగర్ డీసీపీ సురేష్ వెల్లడించారు.

బోధన్ యేదేపల్లి గ్రామానికి చెందిన ప్రియాంక హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీలో ఉంటూ.. రాత్రిళు ఫుట్‌పాత్‌పై నిద్రించేది. ఆ సమయంలో ఆమెకు మంజుల అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఫుట్‌పాత్‌పై ఉంటున్న తనకు భద్రత లేదని తన వెండి ఆభరణాలు మంజుల వద్ద భద్రపరిచింది. కొద్ది రోజుల తర్వాత తన వెండి ఆభరణాలు తిరిగి ఇవ్వాలని కోరగా.. మంజుల ఇవ్వకపోవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అంతు చూస్తానని బెదిరించి వెండి ఆభరణాలు తిరిగి తీసుకుంది. తనకు ప్రియాంకతో ప్రాణహాని ఉందని భావించిన మంజుల.. ఆమెకు సెప్టెంబరు 30న మద్యం తాగించి కేపీహెచ్‌బీ లోధా అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి బ్లేడుతో గొంతుకోసి హత మార్చింది. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు ప్రియాంకను ఎవరో రేప్ చేసి హత్య చేసినట్టుగా సీన్ క్రియేట్ చేసి అక్కడి నుంచి పరారైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసులను డీసీపీ సురేష్ అభినందించారు.



## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నెంబర్ ప్లేట్ లేని 40 ఆటోలకు జరిమానా**
**ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్**



**భద్రాచలం అక్టోబర్ 06 (అక్షరం న్యూస్)**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు. పట్టణంలోని గత రెండు రోజులుగా నెంబరు ప్లేటు లేని అటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 40 ఆటోలను గుర్తించి, ఆదివారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు జరనామా విధించడం జరిగింది. అనంతరం ఆటోలకు నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ... వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్లు వాహనాలకు ప్లేట్ నెంబర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వీర్యంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నా

## దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

**భద్రాచలం అక్టోబర్ 06 (అక్షరం న్యూస్)**

జిల్లాలో దివ్యాంగుల సహాయ ఉపకరణముల కొరకు అక్టోబర్ 08 నుండి 11 వరకు అర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్షరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఎంపిక శిబిరములు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ నెల 8 న మండల పరిషత్ కార్యాలయము-గుండాల, 9న మండల పరిషత్ కార్యాలయము- ఆశ్వరావుపేట, 10న మండల పరిషత్ కార్యాలయము-భద్రాచలం, 11న ఐడిఓసి కార్యాలయము-పాల్వంచ నందు బ్యాటరీ ట్రైసైకిల్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, ఆంధుల చేతికర్రలు మరియు కృత్రిమ అవయవాలు, చంకకర్రలు కొరకు ఎంపిక శిబిరములు నిర్వహించబడును. ఇట్టి సహాయ ఉపకరణములు కొరకు హాజరయ్యే వారు యుడిఐడి కార్డు, సదరమ్ సర్టిఫికెట్, ఆదాయం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, (2) పాస్ ఫోటోలతో రవాణా సౌకర్యం అనుకూలంగా ఉన్న ఎంపిక శిబిరమునకు హాజరు కాగలరు. ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇతర వివరములకొరకు 6301981960, 8331006010, 8096697365 నెంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.

## ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్**

**భద్రాచలం అక్టోబర్ 06 (అక్షరం న్యూస్)**

నేడు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## నెలాఖరులోగా కొత్త రెవెన్యూ చట్టం

**గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకం**
**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల సమావేశంలో పొంగులేటి**



**హైదరాబాద్ అక్టోబర్ 06 (అక్షరం న్యూస్)**

ఈ నెలాఖరులోగా కొత్త రెవెన్యూ చట్టం-24(ఆర్వోఆర్ యాక్ట్)ను అమల్లోకి తేనున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్టుల రూపకల్పనకు ప్రత్యేక కమిటీ వేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో ఆదివారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి సమావేశమమై మాట్లాడారు. 33 జిల్లాలకు సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తామని, ధరణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో బదిలీ చేసిన తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లను సొంత స్థానాల్లోకి బదిలీ చేస్తామన్నారు. కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఆఫీసులు నిర్మిస్తామని చెప్పారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ తొమ్మిది నెలల్లో 3.50 లక్షల ధరణి సమస్యలు పరిష్కరించామని తెలిపారు. దసరాలోగా ఎన్నికల తహసీల్దార్లను సొంత స్థానాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తామని చెప్పారు. రవీందర్‌రెడ్డి, గౌతమ్‌కుమార్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## రెండు యుద్ధాలు జరుగుతుంటే.. ఐక్యరాజ్యసమితి ఎక్కడ?

న్యూఢిల్లీ, అక్టోబరు 6: ప్రపంచంలో నేడు రెండు యుద్ధాలు జరుగుతుంటే.. ఐక్యరాజ్యసమితి ఎక్కడుందని భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ ప్రశ్నించారు. ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయిల్-హమాస్ యుద్ధాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మూడు రోజులు నిర్వహించిన కౌటిల్య ఎకనమిక్ కాంక్లేవ్‌లో చివరిరోజైన ఆదివారం ఆయన ప్రసంగించారు. యుద్ధాలు జరుగుతుంటే ఐక్యరాజ్యసమితి ప్రేక్షక పాత్రకే పరిమితమైందని, మార్కెట్‌లో మనుగడలేని ఒక పాత కంపెనీలాగా దాని తీరు ఉందని జైశంకర్ వ్యాఖ్యానించారు. సంక్షోభాలను పరిష్కరించేందుకు ఐక్యరాజ్యసమితి ఏమీ చేయలేకపోతోందని పేర్కొన్నారు. భద్రతామండలిలో శాశ్వత, తాత్కాలిక సభ్యదేశాల సంఖ్యను పెంచడం సహా ఐక్యరాజ్యసమితిని సంస్కరించాలని గత కొన్నేళ్లుగా భారత్ డిమాండ్ చేస్తోంది.

నవరాత్రులు కదా! ఉపవాసం చేస్తున్నా..

ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, హంగేరియన్-అమెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోసలలో ఎవరితో డిన్నర్‌కు ప్రాధాన్యం ఇస్తారనే ప్రశ్నకు జైశంకర్ చమత్కారంగా సమాధానం ఇచ్చారు. ఓ వార్తా సంస్థ ఇంటర్వ్యూ సందర్భంగా జైశంకర్‌ను ఈ విధంగా ప్రశ్నించగా.. 'ప్రస్తుతం నవరాత్రులు కదా!.. నేను ఉపవాసంలో ఉన్నా' అని నవ్వుతూ జైశంకర్ సమాధానం ఇచ్చారు. కాగా, జార్జ్ సోరోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తీవ్రంగా విమర్శిస్తుంటారు. భారత వ్యతిరేక కార్యకలాపాలకు జార్జ్ సోరోస్ నిధులు సమకూరుస్తున్నారని బీజేపీ తరచుగా ఆరోపిస్తోంది.



# 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలి: రాహుల్



కొల్హాపూర్: రాజ్యంగ పరిరక్షణకు రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇందు కోసం పార్లమెంటులో చట్టాల ఆమోదానికి కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొల్హాపూర్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ, దేశంలో కులగణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందువల్ల ప్రతి కులంలో ఎంతమంది జనాభా ఉన్నారనేది తెలియడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై వారికి ఏమేరకు నియంత్రణ ఉందనేది తెలుస్తుందని అన్నారు.

జమ్మూకశ్మీర్‌లో 'నామినేటెడ్' మంటలు!

'దేశ జనాభాలో 90 శాతం మందికి అవకాశాల తలుపులు మూసేశారు. జనాభాలోని ఒక చిన్నపాటి వర్గమే కీలకమైన విధాన నిర్ణయాలపై ఆధిపత్యం చెలాయిస్తోంది. దేశ జనాభాలో కనీసం 50 శాతం మంది ఓబీసీలు ఉన్నారు. 90 మంది టాప్ ఐఏఎస్ అధికారుల్లో ఈ వర్గం నుంచి కేవలం ముగ్గురే ఉన్నారు. అదేవిధంగా దళితులు, ఆదివాసీలు కలిసి జనాభాలో 23 శాతం ఉన్నారు. కీలక పదవుల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. దళితులు ముగ్గురు, ఆదివాసీలు ఒకరు ఉన్నారు. ఈ వాస్తవాన్ని మరుగుపరచేందుకే జనగణనను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. ఈ వర్గాలను అణగదొక్కేందుకే దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన చరిత్రను పాఠ్యాంశాలలోంచి కనుమరుగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని 'డి రిజర్వేషన్'తో రాహుల్ పోల్చారు. ఏళ్ల తరబడి రిజర్వేషన్లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అణగదొక్కుతున్నాయని విమర్శలు గుప్పించారు.

# అనవసర ఆరోపణలకు నేనెందుకు రాజీనామా చేయాలి?

### - మంత్రివర్గంలో చర్చించి వర్గీకరణపై నిర్ణయం



రాయచూరు(బెంగళూరు): ఎస్సీ వర్గీకరణ అమలుకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం నగరంలో విలేకరులతో మాట్లాడారు. మూడా (మైసూరు అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీ) ఆరోపణలకు సంబంధించి తాను రాజీనామా చేయాల్సిన అవసరమే లేదని సీఎం తేల్చి చెప్పారు. తప్పుడు ఆరోపణలపై రాజీనామా చేయాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. అదే సమయంలో ఆర్.అశోక్ తాను రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి చేయాలని చేసిన సవాలును ప్రస్తావిస్తు ఆయనపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైందని అవినీతి ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలున్నాయని వెల్లడైనందున తొలుత ఆయన తన పదవి నుంచి తప్పుకోవాలన్నారు.

అదే సమయంలో జేడీఎస-బీజేపీ నాయకులు ప్రభుత్వంపైన చేస్తున్న దుష్ప్రచారాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు. ఇచ్చిన హామీలన్నింటిని సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వం పై అక్కసుతోనే ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. జేడీఎస్ నాయకుడు జీటీ దేవేగౌడ తన రాజీనామాపై ప్రతిపక్షాల ఆరోపణల గురించి చేసిన వ్యాఖ్యలు వాస్తవిక దృక్పథంతో చేసినవవేనన్నారు. ముడా కమిటీలో ఆయన కూడా సభ్యుడేనని అక్కడ ఎలాంటి అక్రమాలు జరగలేదన్న విషయం ఆయనకు కూడా తెలుసన్నారు.

అదే విషయమే ఆయన వ్యాఖ్యల్లో ప్రతిధ్వనించిందని ఇందులో తప్పుపట్టాల్సిందేమి లేదన్నారు. కాగా కర్ణాటక స్వర్ణోత్సవాల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి, 1973లో అప్పటి ముఖ్యమంత్రి దేవరాజ అరసు మైసూరు రాష్ట్రానికి కర్ణాటకగా నామకరణం చేసి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా జరుపుకుంటున్న ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇది కన్నడ ప్రజలందరి సంబరమని ఇందులో ప్రతియొక్కరికి భాగస్వామ్యం ఉందన్నారు.

అదే సమయంలో గోకాక్ ఆందోళనలను స్మరించుకోవడం కన్నడిగులుగా మనందరి బాధ్యత అన్న ముఖ్యమంత్రి సంబరాలను విజయవంతంగా జరుపుకునేందుకు ప్రతియొక్కరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తుంగభద్ర చివరి ఆయకట్టుకు సమర్థంగా నీరందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతుందన్నారు. జలావయంలో పూడిక పేరుకుపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతున్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఇప్పటికే తగిన చర్యలు చేపట్టిందన్నారు. క్రస్ట్ గేట్ విరిగిన సందర్భంలోను ఐదు రోజుల్లోనే మరమ్మత్తులు జరిపి సాగు నీటికి కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేశామన్నారు. అంతకు ముందు సీఎం కర్ణాటక రాష్ట్రానికి పేరు నిర్ణయించి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావడం కొత్త ఉత్తేజాన్నిస్తున్నట్లు తెలిపారు. గోకాక్ చళువళి హిన్నోట-మున్నోట నేరుతో శనివారం నగరంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

# జైల్లో ఖైదీలకు మటన్ బిర్యానీ, బసంతీ పులావ్



పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. జైలులో ఉన్న ఖైదీలకు సర్కార్ దసరా సందర్భంగా శుభవార్త చెప్పారు. కుటుంబానికి దూరమైన దాదాపు 28 వేల మంది ఖైదీలకు ఈ దసరాకు పసందైన వంటకాలతో భోజనం అందించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే చికెన్, మటన్, చేపలు సహా అన్ని రకాల వెజ్, నాన్ వెజ్ వంటకాలను లంచ్, డిన్నర్ మెనూలో చేర్చనున్నట్లు వెల్లడించారు. ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకువచ్చేందుకు దుర్గా పూజల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఈనెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్న అన్ని జైళ్లల్లో ఈ వంటకాలను వడ్డించనున్నారు. మెనూలో మటన్ బిర్యానీ, చికెన్ కర్రీ, బసంతి పులావ్, మాచెర్ మాతా దియే పుయ్ షాక్ (చేప తలతో కూడిన మలబార్ బచ్చలికూర), మాచెర్ మాతా దియే దాల్ (చేప తలతో పప్పు) తదితర వంటకాలు వడ్డించనున్నారు. ఓ వైపు వారిలో మార్పు రావడంతోపాటు.. పండగను కుటుంబానితో కలిసి చేసుకోలేకపోయామనే బాధనుంచి బయటపడేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు చెప్పారు.

ఈ ఆహార పదార్థాలన్నీ జైలులో ఉండే ఖైదీలతోనే తయారు చేయించనున్నట్లు తెలుస్తోంది. వంటకాలను ఖైదీలతో పాటు రిమాండ్ ఖైదీలకు కూడా అందిస్తారు. షష్టి నుంచి దశమి వరకు లంచ్, డిన్నర్ మెనూ అమల్లో ఉంటుంది. ఇక దుర్గాపూజ ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతీ సంవత్సరం మంచి ఆహారాన్ని అందిస్తామని జైలు అధికారులు వెల్లడించారు. ఖైదీల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని.. వారి ముఖాల్లో చిరునవ్వు తెసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

వంటకాల్లో ఇంకా..

లూచీ చోలార్ దాల్, పాయేష్, చికెన్ కర్రీ, మాచర్ మాతా దియే పుయ్ షక్, పొటోల్ చింగ్రీ, మటన్ బిర్యానీ విత్ రైతా, మాచెర్ మాతా దియే దాల్, ఆలు, బసంతి పులావ్ అందిస్తారు. అయితే ఎవరికి నచ్చిన ఆహారం వారు తీసుకోవచ్చని జైలు అధికారులు వెల్లడించారు.

## ఒక కుటుంబం.. 20 గిన్నిస్ రికార్డులు

పటాన్చెరు రూరల్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు మూడు (18, 19, 20వ) గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి కుటుంబసభ్యులతో శివాలి జోహ్రి శ్రీవాస్తవ చరిత్ర సృష్టించారు. 3,100 ఒరిగామి నెమళ్లు, 1,100 ఒరిగామి చొక్కాలు, 3,200 ఒరిగామి పందుల బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు ముందు శివాలి కుటుంబం చేతితో తయారుచేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఒరిగామి వేల్స్ పెంగ్విన్లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, కుక్కలు, రాక్షస బల్లులు.. మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 17 గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది.ఇవేకాక 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్, పది యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 20 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకుల పతి ప్రొఫెసర్ డీఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు అభినందించారు.






## మీ వద్ద రూ.కోటి ఉందా! 2050 కల్లా ఆ విలువ ఎంత తగ్గుతుందో తెలిస్తే..

ఎవరి వద్దనైనా రూ. కోటి ఉంటే వాళ్లు కచ్చితంగా కోటీశ్వరులే. పిల్లల, చదువులు, వైద్య ఖర్చులు..ఇలా ఏ అవసరానికైనా ఆందోళన అక్కర్లేదు. కానీ, ఈ డబ్బుతో భవిష్యత్తుకు భరోసా లభించినట్టేనా అంటే అస్సలు కాదని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. దాదాపు మరో పాతికేళ్లకు ఈ డబ్బు విలువ ఏకంగా ఐదొ వంతుకు పడిపోతుందని అంటున్నారు. అంటే, నేటి రూ. కోటి 2050 నాటికి రూ.17.41 లక్షలతో సమానమట (%ూవతీంశీఖశ్రీ ఖీఅఖఅషవ%). అదెలా సాధ్యమని అంటరా? అయితే, ఈ కథనం మీ కోసమే..

అంతా ద్రవ్యోల్బణం మాయ..!

కాలం గడిచే కొద్దీ డబ్బు విలువ పడిపోవడాన్నే ద్రవ్యోల్బణం అంటారు. ఉదాహరణకు ఇరవై ఏళ్ల క్రితం రూ.100కు లభించే ఏ వస్తువుకైనా నేడు అంతకు రెట్టింపు పెట్టాల్సి వస్తోందంటే రూపాయి విలువ పడిపోయిందనే అర్థం. గత దశాబ్దంలో భారత్‌లో ద్రవ్యోల్బణం సగటు 5-6 శాతంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదే తీరు కొనసాగితే రూపాయికున్న కొనుగోలు శక్తి మరింతగా తగ్గుతుంది. అంటే.. వచ్చే పదేళ్లల్లో రూ.కోటి కాస్త రూ.55.84 లక్షలుగా మారుతుంది. మరో పదేళ్లకు ఇది రూ.31.18 లక్షలుగా మారుతుంది. ఇక 2050 కల్లా కోటి కాస్త రూ.17.41లకు సమానంగా మారిపోతుంది.

భారత మార్కెట్లోకి రోల్స్ రాయిస్ కలినాన్ సిరీస్-2

గత కొన్ని దశాబ్దాలుగా బంగారం ధరల్లో వస్తున్న మార్పులు గమనిస్తే ఈ విషయం మరింత స్పష్టంగా ఉంటుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 1950ల్లో 10 గ్రాముల బంగారం ధర రూ.99గా ఉండేది. నేడు పది గ్రాముల బంగారం ఏకంగా రూ.78 వేలకు చేరుకుంది. అంటే..1950ల్లో నెలకు రూ.200 సంపాదిస్తూ విలాసవంతమైన జీవితం అనుభవించిన వాళ్లు ఇప్పటికీ అదే లైఫ్ స్టైల్ కొనసాగించాలంటే వారి సంపాదన నెలకు రూ.1.5 లక్షలుగా ఉండాలన్నమాట.కష్టపడి సంపాదించుకున్న డబ్బు విలువ ఇలా మంచులా కరిగిపోకుండా ఉండాలంటే పెట్టుబడుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. కేవలం సేవింగ్స్ బ్యాంకులో డబ్బు దాచుకోవడమే కాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్, బంగారం ఇలా రకరకాల పెట్టుబడి సాధనాల్లోకి డబ్బు మళ్లిస్తే అనుకోని నష్టాలు, ద్రవ్యోల్బణం తాలూకు నష్టాలు పోను మంచి రాబడి కళ్ల చూడొచ్చని చెబుతున్నారు.



# కరోనాను జయించిన 'టిమ్స్' కనుమరుగు

**కొవిడ్ చికిత్స అందించేందుకు 2020లో ఏర్పాటు**

**ఇతర వైద్య సేవలపై దృష్టిపెట్టని కేసీఆర్ ప్రభుత్వం**

**కరోనా అనంతరం నిలిచిపోయిన వైద్య సేవలు**

**తిరిగి స్పోర్ట్స్ అథారిటీకి అప్పగించేందుకు చర్యలు ముమ్మరం**




హైదరాబాద్: కరోనా సమయంలో వైద్య సేవలు అందించేందుకు గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన టిమ్స్ ఆస్పత్రి మూన్నాళ్ల ముచ్చటగా మారింది. గచ్చి బౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో మళ్లీ అక్కడ స్పోర్ట్ అథారిటీ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇక్కడ కరోనా బాధితులకు చికిత్సలు తప్ప పూర్తి స్థాయిలో అన్ని విభాగాల వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాటు చేయకపోవడంతో రోగులకు మెరుగైన చికిత్సలు అందించలేకపోయారు. కొవిడ్ రోగుల ప్రాణాల మీదకు వస్తే స్పెషాల్టీ విభాగాలకు చెందిన వైద్యులు లేకపోవడంతో వారిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మెడికల్ ఆఫీసర్ స్థాయి వైద్యులు మాత్రమే ఉండటం, ఇతర విభాగాలకు చెందిన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు రావడం తగ్గిపోయారు. కేవలం జలుబు, దగ్గు వంటి వాటికి మాత్రమే వైద్యం అందిస్తుండటంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయికి చేరుకుంది టిమ్స్ పరిస్థితి. దీంతో దీనిని ఆరోగ్యశాఖ నుంచి మళ్లీ స్పోర్ట్స్ అథారిటీకి బదిలీ చేయనున్నారు.

దృష్టి సారించని బీఆర్ఎస్ ప్రభుత్వం

నగరానికి నలువైపులా మల్టీ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులను నిర్మిస్తున్నామని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా అల్వాల్, ఎర్రగడ్డ, కొత్తపేట సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులకు భూమిపూజ చేసి నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ టిమ్స్‌పై దృష్టి సారించలేదు. దీంతో రెండేళ్ల నుంచి ఇక్కడ వైద్య సేవలు దాదాపుగా నిలిచిపోయాయి. క్రమేణా ఇక్కడి వైద్యులు, నర్సులు, సిబ్బందిని నిలోఫర్, గాంధీ, ఉస్మానియా, చెస్ట్, సుల్తాన్ బజార్‌లోని ప్రసూతి ఆస్పత్రులకు తరలించారు.

యుద్ధ ప్రాతిపాదికన సౌకర్యాలు..

బీఆర్ఎస్ ప్రభుత్వం కొవిడ్ మొదటి వేవ్‌లో అత్యవసర వైద్య సేవలు అందించడానికి యుద్ధ ప్రాతిపదికన వైద్య సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేసి 2020 ఏప్రిల్ 20న టిమ్స్‌ను ప్రారంభించింది. 3వ అంతస్తులో 1500 పడకలు, ఐసీయూలో 50 పడకలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక వార్డులు, వైద్య పరికరాలు, వెంటిలేటర్ సదుపాయాలు కల్పించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో మెడికల్ ఆఫీసర్లు, ప్రొఫెసర్లు, నర్సులు, ఇతర సిబ్బందిని నియమించారు. కరోనా రెండో వేవ్‌లోనూ ఈ ఆస్పత్రిలో వైద్య సేవలందించారు.

## వెయిటర్ ఉద్యోగాల కోసం పోటెత్తిన భారతీయ విద్యార్థులు..



కెనడా, అక్టోబర్ 06: విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లిన విద్యార్థులు.. పార్ట్ టైమ్ జాబ్ చేస్తారన్న సంగతి అందరికి తెలిసిందే. అయితే ఓ హోటల్‌లో.. సర్వర్‌గా, వెయిటర్‌గా పని చేసేందుకు భారతీయులు భారీగా క్యూ కట్టారు. ఈ ఘటన కెనడాలో బ్రాంప్టన్‌లోని తందూరి ఫ్లేమ్ రెస్టారెంట్ వద్ద చోటు చేసుకుంది. సదరు రెస్టారెంట్‌లో సర్వర్, వెయిటర్ ఉద్యోగాల కోసం.. దాదాపు 3 వేల మంది విద్యార్థులు క్యూ కట్టారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బ్రాంప్టన్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభించనున్నాం. అందులో సర్వర్లు, వెయిటర్ల జాబ్‌ల కోసం రెస్టారెంట్ నిర్వాహకులు ఓ ప్రకటన ఇచ్చారు. దీంతో ఆయా ఉద్యోగుల కోసం భారతీయ విద్యార్థులు పెద్ద క్యూ కట్టారు. అయితే ఈ ఉద్యోగాల కోసం భారీగా క్యూ కట్టిన ఈ వీడియోను మేఘ్ అప్‌డేట్స్ తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేసింది. ఇది ఒక భయానక దృశ్యమన్ని అభివర్ణించింది. ఈ దృశ్యం కెనడాలో నిరుద్యోగాన్ని సూచిస్తుందని తెలిపింది. ఈ నేపథ్యంలో విదేశాల్లో ఉద్యోగాలు అందుకోవాలని కలలు కంటూ భారత్ నుంచి కెనడా బయలుదేరే విద్యార్థులు ఓ సారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మేఘ్ అప్‌డేట్స్ అభిప్రాయ పడింది. ఈ వీడియో వైరల్‌పై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

ప్రస్తుతం ఆర్థిక మంద్యం నడుస్తుందని.. ఇటువంటి పరిస్థితుల్లో విదేశాలకు వెళ్లకుండా ఉండమే ఉత్తమమైన నిర్ణయమని ఒకరు స్పష్టం చేశారు. రెస్టారెంట్లల్లో చాలా మంది అంతర్జాతీయ విద్యార్థులు.. ఇలా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ ఉంటారని మరొకరు గుర్తు చేస్తున్నారు. విద్యార్థులు చదువుకుంటూ.. ఇలా పార్ట్‌టైం ఉద్యోగాల చేస్తూ.. ఆర్థిక అవసరాలు తీర్చుకుంటారని ఇంకొకరు వివరించారు. అయితే ఇది నిరుద్యోగం ఎంత మాత్రం కాదని మరొకరు స్పష్టం చేశారు.

ఇది కేవలం పార్ట్ టైం జాబ్ మాత్రమేనని వారు వివరిస్తున్నారు. తొలుత కెనడా వచ్చిన విద్యార్థులకు ప్రారంభం కొద్దిగా కష్టంగానే ఉండవచ్చు. కానీ ఈ కఠిన పరిస్థితులను వారు ఏదో ఒక రోజు అధిగమిస్తారు. అనంతరం సుసంపన్నమైన జీవితాన్ని వారు గడుపుతారని మరొకరు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన మాజీ సీఎం



జంషెడ్‌పూర్: జారా?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయి సోరెన్ అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో ఆయనను చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆసుపత్రి జీఎం డాక్టర్ సుధీర్ రాయ్ తెలిపారు. కాగా, ఆసుపత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చంపయి సోరెన్ చెప్పారు.జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేయడంతో గత ఫిబ్రవరి 2న జారా?ండ్ ముఖ్యమంత్రిగా చంపయి సోరెన్ పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత జూలైలో హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో సీఎం పదవికి చంపయి సోరెన్ రాజీనామా చేశారు. దీంతో తిరిగి హేమంత్ సోరెన్ సీఎం అయ్యారు. ఈ పరిణామలతో అసంతృప్తి చెందిన చంపయి సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అసోం సీఎం హిమంత బిస్వా శర్మ, జారా?ండ్ బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బీజేపీలో చేరారు. 67 గిరిజన నేత అయిన చంపయి సోరెన్ 'జారా?ండ్ టైగర్'గా పేరుంది. 1990లో జారా?ండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు. 2000లో బీహార్ నుంచి జారా?ండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. 1991లో అవిభక్త బీహార్‌లోని సరాయికేల అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత జేఎంఎం టిక్కెట్టుపై 2000, 2005, 2009, 2014, 2019లో వరుసగా గెలుపొందారు.

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా చీకటి కార్తీక్

**కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా అశ్వరావు పేట ఎమ్మెల్యే :జారే ఆదినారాయణ**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.06/ అక్షరం న్యూస్బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏంపిక జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా చీకటి కార్తిక్ ను ఎన్నుకోగా, అధ్యక్షులుగా అశ్వరావు పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , ప్రధాన కార్యదర్శి గా కె. స్వాతిముత్యం ట్రేజెరర్ గా కూరాకుల నరేష్ ఎన్నుకున్నారు. ఇక వైస్ ప్రెసిడెంట్లుగా లేళ్ళ వెంకటరెడ్డి , ఎం. పోస్నేట్, పరస వెంకటేశ్వరరావు, సారేపల్లి శేఖర్ ,కాటంరెడ్డి స్టీఫెన్ లను ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీలుగా మోదుగు జోగారావు, లక్ష్మీనారాయణ బి. సరిరామ్,ఎం.రాంబాబు కొప్పుల సుజాత తదితర గౌరవ మెంబర్లను భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ కబడ్డీ అసోసియేషన్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.

ఈ ఎంపికకు అబ్జర్వర్ గా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె. క్రిస్టఫర్ బాబు , ఒలంపిక్ అసోసియేషన్ నుండి అబ్జర్వర్ గా హనుమంత రాజు ,స్పోర్ట్స్ అథారిటీ నుండి అబ్జర్వర్ గా తిరుమల రావు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడి మృతి

**మల్లంపల్లి గ్రామంలో ఘటన**

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 06: పెద్దనాన్న కుమారుడి దశ దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన హైదరాబాదు లో ని కొత్తపేట అంబేద్కర్ నగర్ కు చెందిన గంగాధరి పవన్(28) అనే యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయి మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. మల్లంపల్లి గ్రామంలో దగ్గరి బంధువు గంగాధరి శ్రీనివాస్ దశ దినకర్మకు హాజరయ్యేందుకు వచ్చిన పవన్ కర్మకాండ అనంతరం బంధువులతో కలిసి గ్రామ శివారులో ఉన్న లచ్చుము చెరువులో స్నానం చేసేందుకు వెళ్లాడు. స్నానం కోసం. వెళ్లిన పవన్ చాలా సేపటి వరకు ఇంటికి రాకపోవడంతో చెరువు వద్దకు వెళ్లి చూడగా, పవన్ ప్యాంటు చెరువులో ఉన్న ముళ్ల కంపకు చిక్కుకొని బయటకు రావడానికి వీలుకాకపోవడంతో ఊపిరి ఆడక నీటిలో మునిగి చనిపోయాడు. మృతుడి తండ్రి అంజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## రైతుల ఆదరణ పొందుతున్న ఇండోఫీల్ వారి "క్యూబికో "

**ఆకు నాణ్యతను పెంపొందిస్తుంది..**

**సులభంగా కరిగిపోతుంది..**






ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల చిన్న మునగాల గ్రామానికి చెందిన చింటూ లక్ష్మయ్య 2 ఎకరాల్లో మిరప పంట సాగు చేస్తున్నాడు.పంటను ఆశించే క్రిమి కీటకాలు, చీడపీడలు అయినటువంటి తెల్లదోమ, పచ్చ దోమ, తామర పురుగు ,నల్లి ప్రధాన కీటకాలను అంతం చేసేం దుకు ఇండోఫిల్ కంపెనీ వారి క్యూబికో మరియు ఇండోలైజర్ వాడినట్టు తెలిపాడు ఈ మందు పిచికారి చేయటం వలన పైన తెలిపిన క్రిమి కీటకాలను సమర్థవంతంగా నిర్మూలిస్తుందని రైతు ధీమా వ్యక్తం చేశాడు రైతులువాడవలసిన వారు ఎకరం నరమోతాదు (క్యూబికో 250 గ్రాములు ఇండోలైజర్ 250 %ఎశ్రీ% ) గా వాడాలని తోటి రైతులకు సూచించారు. ఈ యొక్క మందులు పిచికారి చేయదలచిన వారు అన్ని ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ లలో లభిస్తున్నట్లుసమాచారం.ఈ యొక్క మందు పిచికారి చేయడం వల్ల ఎదుగుదలతో పాటు, మెత్తదనం, అధిక కొమ్మలు, పూత,కాతా రావడం జరుగుతుందని తన అనుభవాన్ని తోటిరైతులకు వివరించారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న వారు ఇండో ఫీల్ కంపెనీ కి చెందిన (%ఐ.+.జు%) నాగరాజు , (%ఐ.+.ూ%) శ్రీనివాస రెడ్డి లు రైతులతో మాట్లాడుతూ ఇండో ఫీల్ ఉత్పత్తులను వివరించారు. ప్రత్యేకంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చౌక ధరలకు వచ్చే నకిలీ మందులను బయో రకాలను వాడి మోసపోవద్దని ఈ సందర్భంగా ఇండో ఫీల్ కంపెనీ సిబ్బంది తెలిపారు.

# కంపుకొడుతున్న మూసీ రాజకీయాలు !

హైదరాబాద్,అక్టోబర్6 (అక్షరంన్యూస్)

తెలంగాణలో మూసీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మురికి కంపు కొట్టిస్తున్నాయి. చివరకు జుగుపస కలిగిస్తున్నాయి. పరస్పర విమర్శలు, బజార్ భాష వాడడం గతంలో ఎప్పుడూ లేనంతగా వినిపిస్తోంది. రాజకీయనాయకులు దిగజారి పోయారు. ముఖ్యంగా కొండా సురేఖ వ్యాఖ్యలతో చిత్రపరిశ్రమ ఎన్నడూ లేనంతంగా ఆక్రందన చెందింది. అలాగే కెటిఆర్పై సురేఖ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు గమనిస్తే రాజకీయాలు ఎంతగా దిగజారి పోయాయో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే మూసీ అభివృద్ది పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులు విపక్షాలకు అస్త్రంగా మారింది. మూస ఈప్రాజెక్టును విపక్ష బిజెపి, బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిగతా ప్రాధాన్యాలను వదిలేసి కేవలం మూసీ, హైడ్రాలనే ప్రధానంగా ఎంచుకున్నది. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం, ధరలపై చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్యను తీర్చం వంటి అనేకానేక సమస్యలు వేధిస్తున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ మంత్రులు కూడా తలాతోక లేకుండా మాట్లాడేస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టుపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. బాధితులకు అండగా బిఆర్ఎస్, బిజెపి నేతలు నిలిచారు. వారికి మద్దతుగా పోరాడుతున్నారు. బాధితులు కూడా మూసీని వదిలి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలకు గురవుతూనే ఉంది. ఈ ప్రాజెక్టును చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణమామే. కానీ ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక ఉండాలి. ఈ క్రమంలో అధికార, విపక్షాల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. విమర్వలు హద్దులు దాటుతున్నాయి. ఈ సమస్య తీవ్రం కాకముందే తాత్కాలికంగా మూసీ ప్రాజెక్టును పక్కన పెట్టి చర్చించాలని పలువురు మేధావులు సైతం సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాటి కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అప్పులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు బాగా బయటకు వచ్చాయి. వీటిపైనే దృష్టి పటెట్ఇ ఉంటే బాగుండేది. ఈ రెండు విషయాలు ప్రభుత్వ ప్రాధాన్యం నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఇప్పుడంతా మూసీ ప్రాజెక్ట్పై రాజకీయం నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపిలకు ఆయుధాలు అందిస్తున్నారని అన్నారు. మూసీతో విపక్షాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. సిఎం రేవంత్ కూడా ఏమాత్రం దూకుడు తగ్గించుకోవడానికి సిద్దంగా లేరు. హైదరాబాద్లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై ఇప్పుడు సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్ను, బిఆర్ఎస్ నేతలను ఇరికిస్తారని ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేఈ లేదని తేలపోయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిఎం రేవంత రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకపోతే కాంగ్రెస్ రుణమాఫీ కూడా ఎదురుదిరుగుతోంది. కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ప్రభుత్వం అంటోంది. అయితే జరగలేదని విపక్షం అంటోంది. ఈ వజషయంలో విపక్షబీఆర్ఎస్కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చినట్లైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చిందని వాటిని అమలు చేయడం లేదని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో కొంత ప్రజా వ్యతిరేకత మొదలైందని చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని , కానీ రేవంత్ విషయంలో అది జరగడం లేదని అంటున్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్ఎస్కు అందివచ్చిన అవకాశంలా మారాయి. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్ది కూల్చివేతల ప్రభుత్వం అంటూ కెటిఆర్ విమర్శలు గుప్పిస్తు న్నారు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో కేసులు వెన్నాడుతున్నాయి. మరోవైపు మూసీ కూల్చివేతలు, సర్వే నిర్వాసితుల్లో దడ పుట్టిస్తున్నది. తహసీల్దార్ల బృందం మూసీ పరీవాహక ప్రాంతాల్లో సంచరిస్తూ నిర్వాసి తులను ఒప్పించే యత్నం చేస్తున్నది. ఆ బృందాలను చూస్తేనే అక్కడి జనం వణికిపోతున్నారు. విడదసీ.. తరలించు అన్నట్టుగా ఒక్కో బృందం కొన్ని కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని వారిని ఖాళీ చేయించే చర్యలకు పాల్పడుతున్నది. తమంతట తాము ఖాళీ చేస్తే రూ.25 వేల పారితోషకం ఇస్తామంటూ ఆశ చూపిస్తున్నారు. కానీ చాలామంది తమ గూడును వదలడానికి అంగీకరించడంలేదు. కొంతమంది పెద్ద దిక్కులేని వాళు భయంగానే అంగీకరించినట్టు చెప్తున్నారు. చాలామంది డబ్బులు పెట్టి జాగాలు కొనుక్కొని ఇండ్లు కట్టుకున్నారు. మూసీ బాధితులు మొత్తంగా రేవంత్రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నది. విపక్షాలు తోడు కావడంతో ఇప్పుడు పరిస్థితి చేజారి పోయే ప్రమాదం ఏర్పడింది.మూసీ సుందరీకరణను ఎవ్వరూ తప్పు పట్టడం లేదు. హైదరాబాద్ అభివృద్ధికి మూసీ సుందరీకరణ కూడా తోడవ్వాలి. అయితే అది విమర్శలకు దారితీయకుండా ప్రశంతంగా సాగితే అందరికీ మంచిది. అలాగే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా ముమ్మరంగా సాగాలి. దెబ్బతిన్న రోడ్లు బాగు చేయడంలో ముందుకు రావడం లేదు. ఈ విషయంలో తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

**రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు**

**అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్**




హైదరాబాద్,అక్టోబర్6 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే

అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రా మ కమిటీల ఎన్నిక



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 6/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల పరిధిలో ని జంగమయ్యపల్లిమత్తమాల్ గ్రామ డాక్ట ర్ బీఆర్ అంబేద్కర్ యువజనసంఘంనూ తన కమిటీలను ఆదివారం ఎల్లారెడ్డినియో జకవర్గ ఇన్చార్జి బిట్ల సురేందర్ అధ్యక్షతన ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లుకమిటీ సభ్యులు తెలిపారుఈ సందర్భంగా వారుమాట్లాడు తూ జంగమయ్యపల్లి గ్రామ అధ్యక్షుడిగా సూడదేవయ్య ఉపాధ్యక్షులుగా పొట్రగం డ్ల గంగారం సూడబాలయ్య ప్రధాన కార్యదర్శిగా బోధనం పౌలుసంయుక్త కార్యదర్శి గా ముల్కి ప్రకాష్ కార్యదర్శిగా బుర్లరత్నం కోశాధికారిగా గుత్తి రాములు సలహాదారు లుగాచంటి లనుఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు తెలిపారు మత్తమాల గ్రామఅధ్యక్షుడిగా ఏ ర్పుల రమేష్ ఉపాధ్యక్షులుగాఏర్పులచిన్న బేగరి ఏవన్ ప్రధాన కార్యదర్శిగా బేగరి సా ల్మన్ సంయుక్త కార్యదర్శిగా సామెల్ జీవర త్నం కోశాధికారిగాసాయిలు ఏకగ్రీవంగా ఎ న్నికైనట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఎల్లా రెడ్డి మండల అధ్యక్షుడు అమృతరావు డి విజన్ అధ్యక్షుడు మర్లుసాయిబాబా కోశా ధికారి రొడ్డ సాయిబాబామండల ప్రధాన కా ర్యదర్శి కుశలకంటిసాయిలు మండల కోశా ధికారి మొగులన్న రుద్రారం గ్రామ అధ్యక్షు డు రాజు తదితరులు పాల్గొన్నారు

# పూర్తి అయిన సులబ్ కాంప్లెక్స్ ను ప్రారంభించరా..?

**కాంగ్రెస్ నాయకులు కాటం సత్యం, కండె పోశం మండిపాటు**



రామగిరి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :
నిర్మాణం పూర్తయిన సులాబ్ కాంప్లెక్స్ లాను ప్రారంభించకుండా ఎందుకు కలాయపానా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశంలు సింగరేణి అధికారులను ప్రశ్నించారు. ఆదివారం పన్నూర్ గ్రామ పరిధిలోని పన్నూర్ ఎక్స్ రోడ్డులో సింగరేణి ఆధ్వర్యంలో ఓసిపి- 1 2021 ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా అప్పటి తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి అభ్యర్థన మేరకు రెమిడేషన్ ప్లాన్ క్రింద నిర్మించిన సులాబ్ కాంప్లెక్స్ లను చూపుతూ వారు విలేకరుల సమావేశం నిర్వహించి మట్లాడుతూ.. గ్రామ పరిధిలో రెమిడీషన్ ప్లాన్ కింద మూడు సులాబ్ కాంప్లెక్స్ లను నిర్మాణానికి అంగీకరించి, టెండర్ ద్వారా నిర్మాణాలను సైతం పూర్తి చేసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ప్రారంభించడానికి సింగరేణి అధికారులు కాలయాపన చేస్తున్నారని దుయ్యాబట్టారు. నిర్మాణం పూర్తాయి నెలలు గడుస్తున్నా ప్రజాలా అవసరలా కొరకు నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ ల ప్రారంభోత్సవానికి సింగరేణి అధికారులకు ముహూర్తం కలిసి రావట్లేదాని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలపై సింగరేణి అధికారులు అవలంబిస్తున్న నాన్చుడు ధోరణికి ఇకనైనా స్వస్థి పలికాలాన్నారు. వెంటనే జీఎం ఎన్.సుధాకర్ రావు దృష్టి సారించి బాధ్యులైన సంబంధిత సివిల్ శాఖ అధికారులు అదేశించి అతి త్వరలో సులబ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తీసుకురావాలనీ ఈ సందర్భంగా వారు కోరారు.

# దేశం కోసం పని చేయాలి....





**మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు**

మెదక్ బ్యూరో /పాపన్నపేట/అక్టోబర్ 06(అక్షరం న్యూస్):
ప్రపంచ దేశాలకు దిశా నిర్దేశం చేసే సత్తా భారతదేశంకు ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.విజయదశమి ఉత్సవం,ఆర్ఎస్ఎస్ శత జయంతి ప్రారంభ ఉత్సవాలలో భాగంగా పాపన్నపేట,టేక్మాల్ మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాపన్నపేట మండల కేంద్రంలో పదసంచాలన్ భారీ ఎత్తున నిర్వహించారు.గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి నెహ్రూ విగ్రహం వద్ద వక్త బండి వెంకటేశ్వర్లు ప్రసంగించారు.ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని,ఈదేశంలో మనం పుట్టడం గర్వకారణం అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని,ఎక్కడ ఏ చిన్న ఆపద వచ్చినా ముందుగా వారికి సహాయ సహకారాలు అందించేది ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు.ఇందులో భాగంగా కంద కార్యవాహ దుర్గేష్,తోట రవీందర్,కృష్ణ రెడ్డి,సుంకరి సాయిలు,కృష్ణ రెండు మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.





# ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల్లో స్థానిక నిరుద్యోగులకే అవకాశాలు ఇవ్వాలి..




**. నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే సహించేది లేదు... ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

జ్యోతి నగర్ అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శనివారం రాత్రి ఎన్టిపిసి కాంట్రాక్టర్లు పోలీసులతో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సి సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రాజెక్టు రామగుండం ప్రాజెక్టుల్లో ఏ లాంటి ఉద్యోగ అవకాశాలు వచ్చిన స్థానిక నిరుద్యోగులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇతర రాష్ట్రాల వారిని చేర్చుకోకూడదని అలాంటి వారి వివరాలు కూడా ఇవ్వాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో వేలాదిమంది నిరుద్యోగులు ఖాళీగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇంతకుముందు ఖాళీలను నిరుద్యోగులతో భర్తీ చేయడానికి కొందరు కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేసినట్టు తన దగ్గర సమాచారం ఉందని అన్నారు. ఇకముందు ఎవరైనా నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే పోలీస్ కేసు తప్పదని హెచ్చరించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. నిరుద్యోగులకు తగిన అవకాశాలు ఇవ్వాలని ఐటిఐ పాలిటెక్నిక డిప్లమా చేసిన వారికి ఆ యొక్క కాంట్రాక్టు లో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రామగుండం సీ ఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ సతీష్ ఎన్టిపిసి కాంట్రాక్టు అసోసియేషన్ నేతలు దాడి శ్రీనివాస్ రాజేశం ఏ బి సి రెడ్డి వివిఆర్ ఎలిని నారాయణ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారా మచంద్ర స్వచ్ఛంద సంస్థ భజన బృందానికి సత్కారం



జ్యోతి నగర్ అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 3 వ సారీ శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగం గా శనివారం రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భజన బృందానికి శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవ సంస్థ తరఫు న ప్రతి ఒక్కరికి చిరు సత్కారాన్ని 32 డివిజన్ బిజెపి యువ నాయకుడు కొండపర్తి సంజీవ్ కుమార్ చేతుల మీదుగా సంస్థ సభ్యుల మిట్టపల్లి అశోక్ చంద్ర మోహన్ చంద చేతుల మీదుగా జ్ఞాపికలు కండువాళ్ళతో సత్కరించడం జరిగింది. మా సంస్థ చేపట్టే కార్యక్రమాలకు సహాయపడే ప్రతి ఒక్కరిని మా సంస్థ గుర్తించి పి గౌరవిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## థర్మల్ ప్లాంట్‌ను జెన్‌కో ద్వారా నిర్మించాలి

**సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



జ్యోతి నగర్, అక్టోబర్ 6 : పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ రామగుండం థర్మల్ ప్లాంట్‌ను టీజీ జెన్‌కో ద్వారానే నిర్మించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెన్‌కోకు చెందిన ఈ పవర్‌ప్లాంట్‌ను మూసివేసి, 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి, ఆ సంస్థతో విద్యుదుత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. కొత్తగా నిర్మించే థర్మల్, జల, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను జెన్‌కో ద్వారానే నిర్మించాలని ఆయన కోరారు. జెన్ కో ద్వారా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మిస్తే 2,500 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థలో 49 శాతం కేంద్రం వాటా ఉందని.. జెన్ కో మాత్రం నూరు శాతం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థను బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు తక్కువ ధరకే కరెంట్ లభించి ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరామ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) అక్టోబరు06: వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామును మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు గాదె రమేష్, భాస్కర్, గాదె మహేందర్ రెడ్డి, రంగురాజు, అల్లిబిల్లి కృష్ణ, జీడికంటి రాజ్ కుమార్, శ్రీహరి, కిషన్, మునీర్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 6/అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి మండలంలోని అ న్నసాగర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈసందర్భంగా గ్రామస్తులుమాజీ ము న్సిపల్ చైర్మన్ సత్యనారాయణకుమార్కెట్ కమిటిచైర్మన్ వెంకట్ రాంరెడ్డికి శాలువతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ జ డ్పీటీసీసామెల్ తిమ్మారెడీ మాజీసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గంటసాయిలు గురుప్రతాప్ కృష్ణారెడ్డి గంగారెడ్డి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## చెరువులో పడి వ్యక్తి మృతి



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 06(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి గ్రామం లో దానగుంట చెరువులో పడి వ్యక్తి మృతి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చిరులో నుండి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం పంపించారు ఎస్ఐ జి అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కనగర్తి గ్రామానికి చెందినపెరిక మొండి వయసు 60 సంవత్సరాలు అనే వ్యక్తి గత 15 సంవత్సరాల నుండి భార్య చనిపోవడంతో ఇద్దరు పిల్లలు కూతురుకు వివాహం చేసి అత్తారింటికి పంపించడం జరిగిందని కూతురు తోటి ఇప్పటివరకు తనకు ఇలాంటి సంబంధం లేకుండా ఉంటున్నాడని కొడుకు హైదరాబాదులో ఏదో ఉద్యోగంలో చేస్తున్నాడని గత 15 సంవత్సరాల క్రితం భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉంటూ గ్రామంలో ఉండేవాడని ఉన్న రోజు తిని లేని రోజు ఉపవాసం ఉండే వ్యక్తిని అనుకోకుండా చెరువులోకి బహిర్భూమికి వెళ్లి దానకుంట చెరువులో పడి మృతి చెందాడని కూతురు దుబాసి రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కిషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు

## ఎమ్మెల్యే ఆదేశాలతో దారి సుగుమం





ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 06(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో గ్రామం నుండి కర్రెల్లప్ప కుంట సమీప రైతులకు గత తాతల నాటండి దారి ఉండేదని గత ఆరు నెలలుగా దారిని పూర్తిగా కొంతమంది ఆక్రమించుకోవడంతో కర్రెల్లప్ప కుంట శివారు రైతులుకు దాదాపు 150 నుంచి 200 ఎకరాల రైతుల కు దారి లేక అవస్థ పడుతున్నారని ఈ తరుణంలో గ్రామంలో అనేకసార్లు పంచాయతీలు నిర్వహించిన సమస్య కొలిక్కి రాకపోవడంతో రైతులంతా కలిసి స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లారు ఈ విషయం తప్పకుండా పరిష్కరిస్తానని రైతులకు భరోసా కల్పించి శనివారం. కేడీసీసీ గోదాం ప్రారంభించిన అనంతరం జీలకుంట గ్రామానికి వచ్చి దారిని పరిశీలించారు అనంతరం పొత్కపల్లి ఎస్సై అశోక రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు అనేక మంది రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ సమస్యను వెంటనే తగినటువంటి పరికరాలతో దారిని క్లియర్ చేయాలని ఎక్కడైతే సమస్య ఉందొ ఆ రైతులతో కూర్చొని వారికి పూర్తి వివరాలు తెలియపరచి దారికి సుగుమం చేయాలని ఆదేశించడంతో ఆదివారం స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో దారిని సుగుమం చేశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి ఇబ్బంది పడుతున్న మా సమస్యను స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాలతో సమస్యను పరిష్కారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి జే రవి జున్నుతుల రవీందర్ రెడ్డి మారం భగవాన్ రెడ్డి చర్లపల్లి రాజయ్య మల్లారెడ్డి కర్ణాకర్ శివ. మూల రవి చర్లపల్లి రాజు గౌడ్ ప్రసాద్ మారెల్లి రమేష్ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

## అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/వైరా అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండల పరిధిలోని పెద్ద మునగాల గ్రామానికి చెందిన గంజి రాము వారి మనవడు అన్నప్రాసనవేడుక ఆదివారం ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కనగంటి రావు నరసింహారావు, సోలా శ్రీను, దాసరి వీరబాబు, గంజి రాము, కనగంటి వెంకన్న, అర్జున్, కిరణ్, కృష్ణ, చిలుకూరు ఉపేందర్, తదితరులు ఉన్నారు.

## పాస్టర్ స్టీవెన్సన్ కుటుంబాన్ని సన్మానించిన మండల పాస్టర్లు..



ఖమ్మం/ వైరా అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)

వైరా:- గత నెల 17 న వైరా మండలం నుండి మొట్టమొదటిసారిగా ఏసుక్రీస్తు జన్మించిన,తిరిగిన ప్రదేశాలైన ఇజ్రాయేల్,యెరుషలేము ఐగుప్తు,జోర్డాన్,కానాను తదితర ప్రదేశాలకు వెళ్లి క్షేమంగా వచ్చిన సందర్భంగా వైరా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆదివారం పాస్టర్ బి.స్టీవెన్సన్ కుటుంబాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల పాస్టర్లతో వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం మండల పాస్టర్లు స్టీవెన్సన్ కుటుంబాన్ని పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ గౌరవాధ్యక్షులు చిలుకా చిన్నకోటయ్య, అజరయ్య, సుధాకర్,యెహ్కెల్, ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ మోదుగు వినోద్ కుమార్, ట్రెజరర్ రూపస్ బాబు, జాయింట్ సెక్రెటరీ యెషయా, కన్నెగంటి ఇశ్రాయేలు,నల్లగట్ల తిమోతి తదితర మండల పాస్టర్లు పాల్గొన్నారు.

# దాగూర్ విద్యాసంస్థలలో హోరెత్తిన బతుకమ్మ సంబరం..









**బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో విద్యార్థినీల హుషారు..**

**పూజలు, చప్పట్లు, తాళాలు నృత్యాలతో బతుకమ్మ వేడుకలు..**

ఖమ్మం/ వైరా అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బతుకమ్మ సంబరాలు...

వైరా క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత పూజ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగని, కుల, మత ,వర్గ, తారతమ్యాలు లేకుండా అందరూ జరుపుకునే పండుగని బతుకమ్మ పండుగని దేశ ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించాలని తెలుగు ఆడబిడ్డలు వేడుకొనే పండుగని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాటి చుట్టూ నృత్యాలతో బతుకమ్మల పాటలు పాడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్



సంక్రాంతి సంయోగిత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యాపకులు నాగలక్ష్మి, చైతన్య, స్పందన , ధనమ్మ, లత,ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, మజీద్, వేణు,రాము తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రజలకు శాపాలు !

**అభివృద్ధికి నోచుకోని పల్లెలు !!**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**



ఖమ్మం/వైరా అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శాఖ మహాసభ పల్లెపు ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముందుగా పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ప్రమీల పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు, పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ పాలకులు నిర్లక్ష్య తోటే ప్రజాభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. గ్రామాల్లో మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాల్లో స్థానిక సమస్యలు గాలికి వదిలేసారని, ప్రజాభివృద్ధి పట్టకపోగా ప్రభుత్వ ఆస్తులు కాపాడుకొని లేని స్థితిలో పాలకవర్గాలు, ప్రభుత్వ అధికారులు ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని పరిస్థితిలో ప్రజల ఆలోచనలను పక్కకు మళ్ళించే ప్రయత్నం చేస్తూ ప్రస్తుతం హైడ్రా పేరుతో ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, గత ప్రభుత్వాలకు ఇప్పుడు జరుగుతున్న హైడ్రా గురించి తెలియదని, పర్మిషన్ లేకుండా ప్రభుత్వ పాలక వర్గాల కనుసన్నల్లో ఈ దందా జరిగిందని అన్నారు. తండ్రి హయాంలో బావులు తవ్వితే కొడుకు తాడు చాలదని పుట్టిన చందంగా ఈ రోజు రహదారులను కూడా కబ్జా చేసే పరిస్థితి దాపురించిందని, ప్రజలకు అనేక ఆచారాలు కట్టుబాట్లు ఉంటాయని, వాటికి అనుగుణంగా చనిపోయిన తర్వాత దాహన సంస్కరణకు ఆనాడు ముందుచూపుతో ప్రభుత్వాలు స్థలాలు కేటాయింపు జరిగితే, ఈనాడు ఆ స్థలాల దారులను కూడా ఆక్రమించుకొనే పరిస్థితి దాపురిచ్చిందన్నారు. అధికారులు, పాలకవర్గాలకు తెలిసిన నిమ్మకు నేరెత్తినట్లు ఉంటున్నారని, ప్రజా ఆగ్రహం ముందు ఎవరు తట్టుకోలేని, అదే ఆచరణలో పొరుగు దేశాలలో రుజువతుందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి తక్షణమే గ్రామాలు, మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గాలి వస్తే గలగల వాన వస్తే వలవల అనే చందంగా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలు వెలవెల బోతున్నాయని, రాజకీయ స్వార్థంతో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ నాయకులు గుడిమెట్ల రజిత, నూతనంగా ఎన్నికైన శాఖ కార్యదర్శి ఒర్సు సీతారాములు, దేవుళ్ళ కృష్ణ, బైరవ నాగేశ్వరావు, దేవుళ్ళ మంగా, ఉప్పు రామకృష్ణ, బండారు కరుణ, బైర వెంకటేశ్వర్లు, దుగ్గిరాల బాలకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయాలి.. వై విక్రమ్

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యలపై ఆందోళనలు చేసి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ తెలిపారు. ఆదివారం ఎన్ ఎస్ టీ రోడ్ లో 51, 52 డివిజన్ల శాఖ మహాసభలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను సీనియర్ నాయకుడు ఎస్ కె బుడేన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వై విక్రమ్ మాట్లాడుతూ వీధిలైట్లు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో 51,52 డివిజన్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహించి సమస్యలు పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. నగరంలో వెంటనే అర్హత వున్న వారికి రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి ఎన్ ఎస్ టి రోడ్ సరితా క్లీనిక్ సెంటర్ వరుకు

100 అడుగుల రోడ్ విస్తరణ చేయాలి అని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ నుంచి నూతన బస్టాండ్ కు వెళ్ళడానికి ఎన్ ఎస్ టీ రోడ్ కీలకమైనది అని వెంటనే రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు దేవళ్ళ వీరబాబు,సిహెచ్ భద్రం , పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు నూతన 51, 52 డివిజన్లు శాఖ కార్యదర్శులు గా ఎస్ కె చిన్న హుస్సేన్, మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక అయ్యారు.




# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

**కథానాయిక మాళవికా మోహనన్**



దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుద్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.

## స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఆల్ఫా



యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఆదిత్య చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతోన్న ఈ భారీ యాక్షన్ ఎంటై÷-టర్గ÷నర్‌కు శివరావెల్ దర్శకుడు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది. అలియాభట్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో శార్వారి కీలక పాత్ర పోషిస్తున్నది. అలియా, శార్వారీ ఇందులో సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారని, స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం దర్శకుడు శివ్ రావెల్ ప్రతిభకు అద్దం పడుతుందని మేకర్స్ చెబుతున్నారు. స్టన్నింగ్ విజువల్స్, ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులతో అద్భుతంగా 'ఆల్ఫా' ఉంబోతున్నదని మేకర్స్ పేర్కొన్నారు.

## మతాంతర వివాహంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా

**నటి ప్రియమణి మనోగతం**



దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని ప్రియమణి చెప్పారు. 'జవాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మూడు ప్రాజెక్ట్‌లు విడులయ్యాయి. 'మైదాన్', 'ఆర్టికల్ 370' మిశ్రమ స్పందనలకు పరిమితమయ్యాయి. 'భామాకలాపం 2'తో పాజిటివ్ టాక్ అందుకున్నారు. 2022లో విడుదలైన 'భామాకలాపం'కు కొనసాగింపుగా ఇది వచ్చింది. ప్రస్తుతం ఆమె కన్నడ, మలయాళంలో సినిమాలు చేస్తున్నారు.

## తొలినాళ్లలో ఎంతో కష్టపడాల్సి వచ్చింది: తృప్తి

'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రి. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు. చదువులో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు.

# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

**ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి**

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు రూ.405 కోట్లు వసూలు చేసింది.




# రజనీ ఆరోగ్యమే మాకు ముఖ్యం

**దర్శకుడు లోకేశ్ కనగరాజ్**

సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం కంటే తమకు సినిమా ఎక్కువేమీ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి అనారోగ్యం విషయంలో 'కూలీ' టీమ్‌పై వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ మొత్తం పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే మాకు షూటింగ్ ముఖ్యం కాదు. కాబట్టి ఏదైనా విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే ఇలాంటి వార్తలు రాయాలని కోరుతున్నానంటూ లోకేశ్ కనగరాజ్ చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత రజనీకాంత్ తిరిగి 'కూలీ' సెట్లోకి అడుగుపెడతారని లోకేశ్ తెలిపారు.



# తెలుగు సినిమా అంతా నా వెనక నిలబడింది: నాగ్



'నేను ఎప్పుడూ కూడా చాలా బలమైన వ్యక్తినని అనుకుంటూ ఉంటాను. ఇక నా కుటుంబ రక్షణ విషయానికి వస్తే, నేనొక సింహాన్ని. అదృష్టవశాత్తూ మొత్తం తెలుగు చలనచిత్ర పరిశ్రమ మాకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చింది. ఇది మా నాన్నగారి గొప్పతనం, ఆశీస్సులుగా భావిస్తున్నాను అంటూ తాజాగా కింగ్ నాగార్జున నుండి ఓ మెసేజ్ వచ్చింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదస్పద కామెంట్స్ ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. కేటీఆర్‌ని టా÷-గ్గ÷ట్ చేసే క్రమంలో ఆమె అక్కినేని ఫ్యామిలీపై కూడా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యామిలీ అంతా రెస్పాండ్ అయింది. అక్కినేని ఫ్యామిలీనే కాదు.. మొట్టమొదటిసారి తెలుగు సినిమా ఇండస్టీ కూడా ఒక్క తాటిపైకి వచ్చి కొండా సురేఖ కామెంట్స్‌ని ఖండించారు. కొందరైతే ఆమెపై ధ్వజమెత్తారు కూడా. ఈ విషయంపై

మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. కింగ్ నాగార్జునకు ఇండస్టీ మొత్తం సపోర్ట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఇదే నాగార్జున గతంలో ఒకసారి తెలుగు సినిమా ఇండస్టీ కష్టాలలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కామెంట్స్‌ని నెటిజన్లు బయటికి తీస్తున్నారు. ఏపీకి వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని ఎన్ని ముప్పుతిప్పలు పెట్టాడో తెలిసిందే. మరీ ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల విషయంలో దారుణంగా ప్రవర్తించి, సామాన్యుడికి వినోదం అందాలంటూ నానా యాగీ చేశారు. ఆ టైమ్‌లో నాగార్జున సినిమా విడుదలవుతుండగా.. ఓ రిపోర్టర్‌లో ఈ టికెట్ల ధరలతో మీకు ఇబ్బంది లేదా? అంటే నాకేం ఇబ్బంది లేదు.. నా సినిమాకు ఆ టికెట్ల ధరలు ఓకే అంటూ.. ఇండస్టీ అంతా ఇబ్బంది పడుతున్న సమయంలో నా దారి నాదే అనేలా స్పందించారు. ఇప్పుడదే వీడియోను నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అంతేకాదు,

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609